

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 13, ఆగస్టు 2026 16 పేజీలు



2లో

వైద్య సేవల్లో ఎక్కడా నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ కోయ శ్రీహర్షెద్దపల్లి ఐడీఓసీలో వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్ష

సమన్వయంతో పనిచేసి మెరుగైన సేవలు అందించాలని ఆదేశం



సిరిసిల్ల బాధితులకు అభయమిచ్చిన కేటీఆర్

కాంగ్రెస్ వేధింపులకే నేత కార్మికుడు బలి

చిన్నారి ప్రసన్నకు రూ. 3 లక్షలు, ఉన్నత చదువుల బాధ్యత..

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

దిగజారిన రాజకీయం.. నిందితులను కాపాడే కుట్ర:

సిరిసిల్ల పర్యటనలో కాంగ్రెస్ కుట్రలపై తీవ్ర ఆగ్రహం

2లో

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: కాంగ్రెస్ నాయకుల చిల్లర రాజకీయాలకు ఓ సామాన్యుడు బలైపోయాడని, మనుషుల ప్రాణాలు తీసైనా సరే రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో కాంగ్రెస్ వేధింపుల కారణంగా మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. బాధిత చిన్నారి ప్రసన్న, ఆమె తల్లి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "11 ఏళ్ల చిన్నారి ప్రసన్న 5వ తరగతి చదువుతోంది. కాంగ్రెస్ నేతల వేధింపులు, రాజకీయ కుట్రల వల్ల ఈ రోజు ఆ పాప తన తండ్రిని కోల్పోయి అనాథగా మారింది.

రామగుండం-మణుగూరు

రైల్వే లైన్‌పై కదలిక

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఎంపీ గడ్డం వంశీకృష్ణ భేటీ

రూ.4 వేల కోట్ల ప్రతిపాదిత ప్రాజెక్టుపై పురోగతిని ఆరా

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఆర్ఓబీ, ఎఫ్ఓబీ పనులపైనా చ

రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం-మణుగూరు రైల్వే మార్గం ప్రాజెక్టుపై కేంద్ర రైల్వే శాఖలో కదలిక మొదలైంది. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగా ణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజలకు అవస రమైన రవాణా సౌకర్యాలపై మంత్రితో చర్చించారు.కాంగ్రెస్ ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మల్లు రవి, సురేష్ షెడ్కర్ బుధవారం కేంద్ర మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన పలు రైల్వే అంశాలను వంశీకృష్ణ ప్రత్యేకంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

2లో



2లో

భోజన బిల్లులు మింగేశారు..?

విద్యార్థులకు భోజనం పెట్టకుండానే బిల్లుల చెల్లింపు

గుడ్లు, వంట నిర్వాహకుల బిల్లు స్వాహా

రెండు పాఠశాలల్లో వంట చేయకుండానే బిల్లులు

పర్యవేక్షించని ఉన్నతాధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకుండానే బిల్లులు స్వాహా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పకడ్బందీగా నిర్వహిస్తున్నమని గొప్పలు చెప్పుకునే పాలకులు అధికారులు క్షేత్రస్థాయిలో మాత్రం ఆ స్థాయిలో నిర్వహణ జరగడం లేదు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టినట్లు బిల్లులు తీసుకున్న ఘటన కోనరావుపేట మండలంలోని రామన్నపేట, రాజన్నగొల్లపల్లిలో చోటుచేసుకుంది.

కొండగట్టు అంజన్న హుండీలో డమ్మీ కరెన్సీ కలకలం

హుండీ లెక్కింపులో బయటపడ్డ నకిలీ 500 నోట్ల కట్టలు

హుండీ లోకి ఎలా వచ్చాయి? ఆకతాయుల దుశ్చర్యనేనా

ఘటనపై ఆరా తీస్తున్న ఆలయ అధికారులు

మల్యాల, ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హుండీల ఆదాయంలో 500 రూపాయల డమ్మీ నోట్లు ప్రత్యక్షం కావడం కలకలం రేపింది, ఆలయంలోని 13 హుండీలలో గత 80 రోజులలో వచ్చిన ఆదాయాన్ని బుధవారం అధికారులు లెక్కించగా, నగదు తో పాటు ఏకంగా 5 నకిలీ 500 రూపాయల నోట్ల కట్టలు బయటపడ్డాయి,

2లో



రామగుండం-మణుగూరు

రైల్వే లైన్‌పై కదలిక

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఎంపీ గడ్డం వంశీకృష్ణ భేటీ

రూ.4 వేల కోట్ల ప్రతిపాదిత ప్రాజెక్టుపై పురోగతిని ఆరా

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఆర్ఓబీ, ఎఫ్ఓబీ పనులపైనా చ

రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం-మణుగూరు రైల్వే మార్గం ప్రాజెక్టుపై కేంద్ర రైల్వే శాఖలో కదలిక మొదలైంది. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజలకు అవసరమైన రవాణా సౌకర్యాలపై మంత్రితో చర్చించారు.కాంగ్రెస్ ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మల్లు రవి, సురేష్ షెడ్కర్ బుధవారం కేంద్ర మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన పలు రైల్వే అంశాలను వంశీకృష్ణ ప్రత్యేకంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

రూ.4 వేల కోట్ల ప్రాజెక్టుపై ఆరా

రామగుండం-మణుగూరు రైల్వే మార్గం సుమారు రూ.4 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన ప్రాజెక్టుగా ఎంపీ పేర్కొన్నారు. ఈ మార్గం నిర్మాణం పూర్తయితే పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల ప్రాంతాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ప్రాంతానికి రైల్వే అనుసంధానం మరింత మెరుగుపడుతుందని వివరించారు. పారిశ్రామిక ప్రాంతాల మధ్య సరుకు రవాణా, ప్రయాణికుల రాకపోకలు సులభతరం కావడంతో ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని తెలిపారు.ప్రాజెక్టు ప్రస్తుత స్థితి, సంబంధిత ప్రక్రియల పురోగతి, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి నుంచి ఎంపీ వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి క్షేత్రస్థాయిలో త్వరితగతిన పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ రామగుండం-మణుగూరు రైల్వే మార్గానికి సంబంధించిన పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని వివరించినట్లు ఎంపీ తెలిపారు.

ఆర్ఓబీ, ఎఫ్ఓబీ పనులపై దృష్టి

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే మంజూరైన రైల్వే పైవంతెనలు, పాదచారుల వంతెనల పనులపైనా వంశీకృష్ణ చర్చించారు. నిధుల విడుదల, పనుల అమలులో జరుగుతున్న జాప్యాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత రెండేళ్లుగా ఈ అంశాలపై నిరంతరం సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నప్పటికీ కొన్ని పనులు నెమ్మదిగా సాగుతున్నాయని తెలిపారు. నిర్మాణ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలకు అవకాశం ఉన్నందున పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా నిర్మాణ పనులను సమన్వయంతో చేపట్టాలని కోరారు.

స్టేషన్ల ఆధునికీకరణకు విజ్ఞప్తి

పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల రైల్వే స్టేషన్ల అభివృద్ధి అంశాన్ని కూడా ఎంపీ ప్రస్తావించారు. ప్రయాణికుల సంఖ్య, పారిశ్రామిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్టేషన్లలో మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా స్టేషన్లను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని వివరించారు.

నిరంతరం కేంద్రంతో సమన్వయం

పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో రైల్వే మౌలిక వసతులను బలోపేతం చేయడం, పెండింగ్ ప్రాజెక్టులను వేగవంతం చేయడం, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా కేంద్ర రైల్వే శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నామని గడ్డం వంశీకృష్ణ తెలిపారు. రామగుండం-మణుగూరు రైల్వే మార్గంతోపాటు ఆర్ఓబీలు, ఎఫ్ఓబీలు, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు సంబంధించిన ప్రతి అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పనులు వేగంగా జరిగేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.



కాంగ్రెస్ వేధింపులకే నేత కార్మికుడు బలి

సిరిసిల్ల బాధితులకు అభయమిచ్చిన కేటీఆర్

చిన్నారి ప్రసన్నకు రూ. 3 లక్షలు, ఉన్నత చదువుల బాధ్యత..

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

దిగజారిన రాజకీయం.. నిందితులను కాపాడే కుట్ర:

సిరిసిల్ల పర్యటనలో కాంగ్రెస్ కుట్రలపై తీవ్ర ఆగ్రహం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: కాంగ్రెస్ నాయకుల చిల్లర రాజకీయాలకు ఓ సామాన్యుడు బలైపోయాడని, మనుషుల ప్రాణాలు తీసైనా సరే రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో కాంగ్రెస్ వేధింపుల కారణంగా మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. బాధిత చిన్నారి ప్రసన్న, ఆమె తల్లి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “11 ఏళ్ల చిన్నారి ప్రసన్న 5వ తరగతి చదువుతోంది. కాంగ్రెస్ నేతల వేధింపులు, రాజకీయ కుట్రల వల్ల ఈ రోజు ఆ పాప తన తండ్రిని కోల్పోయి అనాథగా మారింది. ఖిమా నాన్న రాడు.. రెండు రోజులుగా అన్నం తినలేదుఖి అని ఆ చిన్నారి ఏడుస్తుంటే గుండె ద్రవించిపోతోంది. నా 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత దిగజారిన రాజకీయాన్ని ఎప్పుడూ చూడలేదు. కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయాలనుకుంటే ఎన్నికల్లో పోటీ చేయాలి లేదా విమర్శలు చేయాలి.. అంతేగానీ, సామాన్యులను బలిపశువులను చేసి వారి జీవితాలను ఆగం చేయడం ఏంటి?“ అని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున కేటీఆర్ పూర్తి అభయం అందించారు. బాధిత పాప ప్రసన్న పేరు మీద 3లక్షల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తున్నట్లు వెల్లడించారు. పాప 10వ తరగతి వరకు ఉచితంగా చదువుకునేలా సంబంధిత పాఠశాల కరస్పాండెంట్‌తో మాట్లాడటంతో పాటు, ఆపై ఉన్నత చదువుల బాధ్యతను కూడా తానే స్వయంగా భరిస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నూతన ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వకపోతే పార్టీ తరఫున సొంత ఖర్చులతో ఇల్లు కట్టించి ఇస్తామని స్పష్టం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలి: బాధితులకు న్యాయం జరిగే వరకు ఓపిగ్గా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ ఘోర నేరం వెనుక, కుట్ర వెనుక ఉన్న పెద్ద నాయకులను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు చూపి, ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇచ్చి తప్పించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఎంతటి పెద్దవారున్నా బయటకు తీసి, కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని, నిందితులను వదిలిపెట్టేది లేదని ఆయన హెచ్చరించారు.

వైద్య సేవల్లో ఎక్కడా నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ కోయ శ్రీహర్షెద్దపల్లి ఐడీఓసీలో వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్ష

సమన్వయంతో పనిచేసి మెరుగైన సేవలు అందించాలని ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య సేవలకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియను, సర్దుబాటును తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రుల పరిసరాలు, వార్డులు, వైద్య గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రోగులకు అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా చూస్తూ, వైద్యులు మరియు సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవలు తక్షణమే అందాలని, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పవిత్ర, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

భోజన బిల్లులు మింగేశారు..?

విద్యార్థులకు భోజనం పెట్టకుండానే బిల్లుల చెల్లింపు

గుడ్లు, వంట నిర్వాహకుల బిల్లు స్వాహా

రెండు పాఠశాలల్లో వంట చేయకుండానే బిల్లులు

పర్యవేక్షించని ఉన్నతాధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకుండానే బిల్లులు స్వాహా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పకడ్బందీగా నిర్వహిస్తున్నమని గొప్పలు చెప్పుకునే పాలకులు అధికారులు క్షేత్రస్థాయిలో మాత్రం ఆ స్థాయిలో నిర్వహణ జరగడం లేదు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టినట్లు బిల్లులు తీసుకున్న ఘటన కోనరావుపేట మండలంలోని రామన్నపేట, రాజన్నగొల్లపల్లిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరంలో పాఠశాలలు జూన్ 15న ప్రారంభమయ్యాయి. అప్పటి నుండి పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మండలంలో జడ్పీ ఉన్నత పాఠశాలలు 12, ఒక ఆదర్శ పాఠశాల ఉండగా అందులో 1136 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. అదే విధంగా ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు 31 ఉండగా ఇందులో 1568 మంది విద్యార్థులు విద్యనభ్యస్తున్నారు. వీరికి పాఠశాల సమయంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. వంట చేసే నిర్వహకులకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవవేతనంగా రూ.2వేలు, కేంద్ర ప్రభుత్వం ఒక వేయ్యి రూపాయలు అందజేస్తుంది. కాగా జూన్, జూలై మాసాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వంట నిర్వహకులకు రూ.2వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. కేంద్ర ప్రభుత్వం వేయ్యి రూపాయలు ఇంక జమచేయలేదు. అయితే రామన్నపేట ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులు ఉండగా రెండు మాసాలుగా భోజనం ఏర్పాటు చేసినట్లు బిల్లులు చేసి వంటనిర్వహకుల ఖాతాల్లో గౌరవేతనం జమయ్యేలా చేశారు. అదే విధంగా రాజన్నగొల్లపల్లెలో సైతం ఇద్దరు విద్యార్థులు ఉండగా వారు కూడా ఇంటి నుండే మధ్యాహ్న భోజనం తెచ్చుకున్నప్పటికీ, వారికి కూడా రెండు నెలల పాటు వంట చేసినట్లు బిల్లులు చూపేడుతూ వారి ఖాతాల్లో డబ్బులు చేశారు. అంతేఆకకుండా రెండు నెలల పాటు గుడ్లు పెట్టకుండానే పెట్టినట్లు ఆ బిల్లులు కూడా ఖాతాల్లో జమచేశారు. విద్యార్థుల నోటికాడి బువ్వను సైతం లాక్కున్న వారిపై బిల్లులు తీసుకున్నవారిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు సక్రమంగా చెల్లించేందుకు పర్యవేక్షించాల్సిన అధికారులే బిల్లులు చెల్లింపుల స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈఘటనపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి విద్యార్థులకు భోజనం పెట్టకుండానే స్వాహా చేసిన బిల్లులను రికవరీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

కొండగట్టు అంజన్న హుండీలో డమ్మీ కరెన్సీ కలకలం

హుండీ లెక్కింపులో బయటపడ్డ నకిలీ 500 నోట్ల కట్టలు

హుండీ లోకి ఎలా వచ్చాయి? ఆకతాయుల దుశ్చర్యనేనా

ఘటనపై ఆరా తీస్తున్న ఆలయ అధికారులు



మల్యాల, ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేతమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హుండీల ఆదాయంలో 500 రూపాయల డమ్మీ నోట్లు ప్రత్యక్షం కావడం కలకలం రేపింది, ఆలయంలోని 13 హుండీలలో గత 80 రోజులలో వచ్చిన ఆదాయాన్ని బుధవారం అధికారులు లెక్కించగా, నగదు తో పాటు ఏకంగా 5 నకిలీ 500 రూపాయల నోట్ల కట్టలు బయటపడ్డాయి, వీటి విలువ 2 లక్షల 50 వేలు ఉంట్ను ది, అయితే అన్ని హుండీలను విప్పి ఆదాయం లెక్కిస్తున్న సందర్భంగా ఈ నోట్ల కట్టలను మొదట గుర్తించి పక్కకు పెట్టి పరిశీలించగా, అవి అసలు నోట్లు కావని గుర్తించారు, చిల్డ్రన్స్ డమ్మీ నోట్లుగా నిర్ధారణకు రావడంతో ఆలయ అధికారులు అవాక్కయ్యారు, 5 బెండళ్ళు విడిగా లభించడంతో ఆ నోట్లపై జీరోలతో ముదిరించడం కూడా అధికారులు గుర్తుపట్టారు, వెంటనే సిబ్బంది ఆలయ ఈవో అంజన రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వాటిని సీజ్ చేసి పోలీసులకు సమాచారం అందించారు, ఇదిలా ఉండగా కోరిన కోర్కెలు తీర్చే కొండగట్టు అంజన్న సన్నిధికి వచ్చే భక్తులు తమ మొక్కులు చెల్లింపులో భాగంగా కానుకలు హుండీలో వేయడం ఆనవాయితీగా, హుండీలో అసలు నోట్లకు బదులు డమ్మీ నోట్ల కట్టలను వేయడం చర్చ నీయాంశమైంది, హుండీలో దేవునిపై భక్తితో వేసే కానుకలను కూడా అపవిత్రంగా డమ్మీ నోట్లను సమర్పించడం ఆకతాయిలు చేసిన పని లేక చిన్నారులు ఎవరన్నా ఈ ఘటనకు పాల్పడ్డారా ? కోణంపై ఆలయ అధికారులు సీరియస్గా విచారణ జరుపుతున్నారు, ఆలయంలో దొరికిన కరెన్సీ నోట్ల కట్టలు డమ్మీ కరెన్సీ అయినప్పటికీ 500 నోట్ల కట్టల ఘటన సంచలనం రేపింది, కాగా ఈ ఘటనపై ఆలయంలోని సిసి పుటేజీలను పరిశీలించి ఈ అపచారానికి పాల్పడ్డ వారిని గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు, భారీగా పెరిగిన అంజన్న హుండీ ఆదాయం ఇదిలా ఉండగా, కొండగట్టు అంజన్న ఆలయ హుండీ ఆదాయం గణనీయంగా పెరిగింది, 80 రోజుల వ్యవధిలో ఆలయానికి రూ,ఒక కోటి 62,16,621 ఆదాయం సమకూరునట్లు అధికారులు వెల్లడించారు, అంతేకాకుండా 133 విదేశీ కరెన్సీ కూడా భక్తులు కానుక రూపంలో సమర్పించుకున్నారని,కాగా, మిశ్రమ బంగారం ను తిరిగి హుండీలోనే సీజ్ చేసి భద్రపరిచినట్లు ఆలయ అధికారులు తెలిపారు,

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం :ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

ప్రజలకు చేరువగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలి

కార్యకర్తలకు అండగా ఉంటాం

నాయకులు, కార్యకర్తల సమన్వయంతో క్షేత్రస్థాయిలో బలోపేతం

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖనిలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై స్పందించాల్సిన తీరుపై నాయకులతో చర్చించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకెళ్లడంతోపాటు ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలే పార్టీకి బలమని రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకుని ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని కోరారు.పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. పార్టీని బలోపేతం చేసే విషయంలో సమష్టి నిర్ణయాలతో ముందుకు సాగాలని, క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేయాలని సూచించారు.సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పురుషుల పొదుపు సమితి ఆర్థిక భరోసా

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ పురుషుల పొదుపు సమితి ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన సంఘ సభ్యుల కుటుంబాలకు బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో నగదు అందజేశారు. సమితి అధ్యక్షులు గంగిశెట్టి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాల నామినీలకు ఆర్థిక సాయం పంపిణీ చేశారు. సమితి పరిధిలోని రేకొండ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు గోపగోని రమేష్ ఇటీవల మరణించారు. ఆయనకు రావలసిన నియమిత పొదుపులు రూ. 12,000, బోనస్ రూ. 7,748, సామూహిక నిధి క్లెయిమ్ (1, 2) కింద రూ. 70,000, అభయ నిధి కింద రూ. 10,000 కలిపి.. మొత్తంగా రూ. 99,748 లను రమేష్ నామినీ రజితకు అందజేశారు.అదే విధంగా వెంకటేశ్వర్లపల్లి పురుషుల పొదుపు సంఘం సభ్యుడు బొడిగె తిరుపతి ఇటీవల మరణించగా.. ఆయన నామినీ బోడిగే ఎల్లవ్వకు సామూహిక నిధి (1, 2), పొదుపులు, బోనస్ కలిపి మొత్తం రూ.



78,887 లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు తాళ్ల లింగయ్య, సమితి గణకులు అనగోని వీరన్న, సంఘ గణకులు గూళ్ళ శ్రావణ్ కుమార్, పాలకవర్గ సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్, బత్తుల జయపాల్, నార్ల శ్రీనివాస్, పుట్ట శ్రీనివాస్, రాయిశెట్టి అయిలయ్య, గౌరిశెట్టి వెంకటేష్, సోతుకు రవీందర్, గుంటుకు వినయ్ కుమార్, సోతుకు లక్షి మ్మకాంత్, రేకొండ సంఘ పాలకవర్గ సభ్యులు కటుకోజుల రవీంద్ర చారి, పిరాల్ల తిరుపతి, పోగుల రవీందర్, ఫిరల్ల వేణు, చంచల భూమేష్, కనకం రఘు, చంచల వెంకటస్వామి, చంచల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే దంపతులు

అంతర్గాం, ప్రభాత వార్త :



అంతర్గాం మండల కాంగ్రెస్ ఇంచార్జి పెంద్రు హనుమాన్ రెడ్డి అనారోగ్యానికి గురి కాగా బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ దంపతులు గోలి వాడ లోని హనుమాన్ రెడ్డి ని ఆయన నివాసం లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు హనుమాన్ రెడ్డి ఆరోగ్యం పరిస్థితి ని అడిగి తెల్సుకున్నారు. త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. అనారోగ్యం విషయమై ఆందోళన చెందవద్దని హనుమాన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు సమస్య ఏదైనా,ఏ విషయం లోనైనా అండగా ఉంటామని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ దంపతులు భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి సత్తయ్య గౌడ్,సర్పంచ్ లు గాదె ప్రవంతి సుధాకర్, గుమ్ముల మల్లేష్, కొలిపాక చంద్రా రెడ్డి, సంగనవేణి శేఖర్, ఇండబిల్లి రవీందర్, గజ్జెల నాగరాజు, నక్క రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో సుధాకర్ తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు అనధికారులు హాజరుకావాలని కోరారు

కేసుల పరిష్కారంలో

నాణ్యమైన దర్యాప్తు ముఖ్యం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నేర సమీక్షా సమావేశంలో అధికారులకు ఆదేశం



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టి పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. విధుల్లో అలసత్వం, నిరక్ష్యం చూపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో బుధవారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సీసీటీఎన్ఎస్ 2.0 ద్వారా కమిషనరేట్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని సీసీటీఎన్ఎస్‌లో సకాలంలో నమోదు చేయాలని, ఆర్థిక నేరాల కేసుల్లో నిబంధనల ప్రకారం ఆస్తుల జప్తు ప్రక్రియను తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పేకాట, పీడీఎస్ బియ్యం మళ్లింపు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

హుజూరాబాద్‌లో పోలీసుల డేగకన్ను...

సరైన పత్రాల్లేని 100 వాహనాలు సీజ్

యువత పెడదారిన పడితే కఠిన చర్యలు: ఏసిపి మాధవి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:



కరీంనగర్ సిపి గౌస్ అలం ఆదేశాల మేరకు హుజూరాబాద్ పట్టణంలో బుధవారం పోలీసులు భారీ బందోబస్తుతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. హుజూరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో పట్టణంలోని బుడిగే జంగాల కాలనీ, గణేష్ నగర్‌లలో విస్తృతస్థాయిలో ‘కార్డెన్ సెర్చ్ అండ్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా చేపట్టిన ఈ తనిఖీల్లో.. కాలనీల్లో ఆశ్రయం పొందుతున్న కొత్త వ్యక్తులు, అనుమానితులు, నేర చరితులపై ఆరా తీశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని సుమారు 100 వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పత్రాలు సరిచూసిన అనంతరం నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడం లేదా వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఏసిపి స్పష్టం చేశారు.అనంతరం స్థానికులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారి, పోక్సో చట్టం, సిపి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... సోషల్ మీడియా (ఇన్‌స్టాగ్రామ్) పరిచయాలు, ప్రేమ పేరుతో మైనర్లు, యువత దారితప్పి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఏసిపి మాధవి హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. పిల్లల నడవడికపై అనుమానం వస్తే డయల్ 100/112 ద్వారా పోలీసుల సేవలు వినియోగించుకోవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తామని భరోసా కల్పించారు. ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు (సిఐలు) టి. కరుణాకర్, శ్రీనివాస్, రామకృష్ణ గౌడ్, పులి వెంకట్ గౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు (ఎస్ఐలు) రవి, స్వాతి లతో పాటు భారీ సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బొక్కుల వాగులో మునిగి గొర్రెల కాపరి మృతి

మంథని ప్రభాతవార్త:

గొర్రెలను మేపేందుకు వెళ్లిన గొర్రెల కాపరి ప్రమాదవశాత్తు వాగులో జారిపడి మృతి చెందిన విషాద ఘటన బుధవారం చోటుచేసుకుంది. బోయిన్‌పేటకు చెందిన పర్శావేన రాజు (47), తన కూతురు పర్శావేన అలేఖ్య (21)తో కలిసి బుధవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో గొర్రెలను మేపేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో బొక్కుల వాగు వద్దకు చేరుకున్న తండ్రీకూతుళ్లు గొర్రెల మందను వాగు దాటించేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో రాజు ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో జారిపడి మునిగిపోయాడు.తండ్రిని కాపాడేందుకు ప్రయత్నించిన అలేఖ్య కూడా నీటిలో మునిగిపోతూ కేకలు వేయడంతో అటుగా వెళ్తున్న అంకం శేఖర్ వెంటనే స్పందించి ఆమెను నీటిలో నుంచి బయటకు లాగి కాపాడాడు. అనంతరం అంకం శేఖర్, ఆకుల అరవింద్‌లు కలిసి అలేఖ్యకు ప్రథమ చికిత్స అందించారు. స్పృహలోకి వచ్చిన అలేఖ్య తన తండ్రి నీటిలో మునిగిపోయాడని చెప్పడంతో, ఇద్దరూ వాగులో గాలించి రాజును బయటకు తీశారు.వెంటనే రాజును చికిత్స నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే డ్యూటీ డాక్టర్ పరీక్షించి, మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలోనే రాజు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో బోయిన్‌పేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఓదెలలో అవయవ, నేత్ర, దేహదానంపై అవగాహన

ఓదెల, ప్రభాతవార్త: ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవయవ, దేహ, నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భీష్మాచారి మాట్లాడుతూ 2008 నుంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 1,640 నేత్రదానాలు, 160 దేహదానాలు, 95 అవయవదానాలు చేశారని తెలిపారు. ఇందులో ఓదెల మండలం నుంచి 270కుపైగా దానాలు చేయడం విశేషమన్నారు.ఓదెల, అబ్బిడిపల్లి గ్రామస్తులు మరణానంతరం నేత్రదానం చేయాలని సర్పంచ్ ల ఆధ్వర్యంలో తీర్మానాలు చేయడం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓదెల సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ అమరేందర్ హాజరై, ప్రజల్లో అవయవదానంపై చైతన్యం కల్పిస్తున్న సదాశయ ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం మల్లేశం పాల్గొన్నారు.

పలు కళాశాలల్లో నష ముక్త కార్యక్రమంపై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త:

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని శ్రీ అరుణోదయ, రామకృష్ణ డిగ్రీ కళాశాలల్లో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో నష ముక్త కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బ్రహ్మకుమారి రాజేశ్వరి మాట్లాడుతూ నేటి యువత మద్యానికి ధూమపానం నికి దూరంగా ఉండాలని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ 2 ఆగస్టు 2026 నుండి భారత దేశ యువతకు నష ముక్త పిలుపునివ్వడం జరిగిందన్నారు. బ్రహ్మకుమారీస్ బాధ్యత తీసుకొని ఆగస్టు 20 వరకు దేశం మొత్తం మీద దాదాపు పది కోట్ల మంది యువతతో నషాముక్త ప్రమాణ స్వీకారాన్ని చేపించడం జరుగుతుందని, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి తో పాటు మొబైల్ కూడా ఒక వ్యసనమే అని తెలియజేశారు. సమాజ సేవలో ముందుంటామని, కోరుట్ల కి పేరు ప్రతిష్టలు తీసుకొస్తామని విద్యార్థులు అందరితో ఎమ్మెల్యే గారు ప్రమాణం



చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్, వేదిక ఎస్సార మయస అకాడమీ ఎస్ఆర్ఎం ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ సాధన, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ లక్ష్మీభవాని, చిద్రాల నారాయణ, రామకృష్ణ కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్,ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందారంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త:

అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను భీమారం మండలం గోవిందారం గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో మంజూరైన చెక్కులను గ్రామ సర్పంచ్ ఉమారాణి దేవయ్య, ఉపసర్పంచ్ బింగి స్వామి, మండల ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నల్లపు రవికి రూ.40 వేలు, ఎన్నమనేని రామారావుకు రూ.38 వేలు, గొంటి గంగకు రూ.40 వేలు, బాలసాని లతకు రూ.1.75 లక్షలు చొప్పున మొత్తం రూ.2.93 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంట వెంకటేష్, ప్యాట వెంకటేష్, పోతరాజు సత్యయ్య,తోట అనిల్,రాచమల్ల నరేష్, గుమ్మడి మధు, దుంపేట లక్ష్మీ నారసయ్య, మహేష్, పల్లికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ పాఠశాలలో స్టూడెంట్ అసోసియేషన్ ఎన్నికలు

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండలం కొండాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం స్టూడెంట్ అసోసియేషన్ ఎన్నికలను గ్రామ పంచాయతీ ఎన్నికలను తలపించేలా నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు నాలుగు హౌస్‌ల కెప్టెన్లను ఎన్నుకునేందుకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆగస్టు 3న నోటిఫికేషన్ విడుదల చేసి, 6వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం కల్పించారు. మొత్తం 21 మంది పోటీ చేయగా, ఒకరు ఉపసంహరించుకోవడంతో 20 మంది బరిలో నిలిచారు.231 మంది విద్యార్థులు ఓటర్లుగా ఉండగా,ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 211 మంది విద్యార్థులు (91 శాతం) తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియను ఎంపీడీఓ అంజుమ, ఎంఈఓ లక్ష్మినర్సయ్య,కాంప్లెక్స్ హెచ్ఎం ఎండీ హమీద్ పరిశీలించగా విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో ఎన్నికలను నిర్వహించడం



పట్ల ఎంపీడీఓ అంజుమ అభినందించారు. ఈ ఓట్ల లెక్కింపులో సీవీ రామన్ హౌస్ కెప్టెన్‌గా బత్తుల మనోజ్, అబ్దుల్ కలాం హౌస్ కెప్టెన్‌గా మహర్షిణి, రవీంద్రనాథ్ ఠాగూర్ హౌస్ కెప్టెన్‌గా అవిక్షిత్, శకుంతల హౌస్ కెప్టెన్‌గా శ్రీజ విజయం సాధించారు.హెడ్ బాయ్,హెడ్ గర్ల్ విజేతలను కూడా ప్రకటించారు.విజేతలతో ప్రధానోపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించారు.ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు నరేష్, సుమలతతో పాటు సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

హర్ ఘర్ తీరంగా ర్యాలీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తీరంగా ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు మాట్లాడుతూ భారత దేశ ప్రధాని ప్రియతమ నేత నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆజాదిక అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా దేశంలో నీ ప్రతి పౌరునికి దేశభక్తి దేశం భక్తుల గౌరవం పెంపొందించాలనే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగ్ పేరుతో ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గడప గడపకి ప్రతి ఇంటి పైన జెండా ఎగురవేసి దేశ గౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ తుకారాం గౌడ్, ఎర్ర లక్ష్మి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బద్దం తిరుపతిరెడ్డి కోరుట్ల మండల అధ్యక్షులు పంచిరి విజయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి, రాజేందర్ రెడ్డి, గోపు ప్రశాంత్, గ్రామ సర్పంచ్ బడుగు భూమేష్,ఉప సర్పంచ్ గాంధారి శ్రీనివాస్ వార్డ్ మెంబర్ నిరంజన్ కోరుట్ల మండల బీజేవైఎం అధ్యక్షులు వెంకటరెడ్డి రాజు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చల్ల లింగ రెడ్డి, మాజీ సర్పంచ్ తోటలింగారెడ్డి,మండల నాయకులు ,విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో....

మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు చిట్యాల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలతో మేడిపల్లిలో వీధుల్లో సాగిన ర్యాలీ జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచింది. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలతో మేడిపల్లి వీధుల్లో సాగిన ఈ బైక్ ర్యాలీకి జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన మాజీ సైనికుడు మెట్టు ప్రకాష్ ను



పూలదండ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

భీమారంలో...

భారతీయ జనతా పార్టీ భీమారం మండల అధ్యక్షులు నాగం శివకుమార్ ఆధ్వర్యంలో భీమారం మండలంలో బుధవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు:హర్ ఘర్ తిరంగ్ా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీలో జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగ్ా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాగం శివకుమార్ తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముంజ శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి, సర్పంచులు ఏనుగుల లచ్చయ్య, దుంపల మనోజ్ రెడ్డి, కోటగిరి లింగం గౌడ్, ఉపాధ్యక్షులు గోపు సాయిరెడ్డి, సంతోష్, తిరుపతి దుంపేట, సీనియర్ నాయకులు జగన్నెడ్డి, పవన్ రెడ్డి, శ్రీనివాస్, నరేష్, వంశీ, రాజేశం, మురళి, గంగారం, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

→



హామీలు అమలు చేయాలి

కోరుట్ల టౌన్,ప్రభాతవార్త:



ఉద్యోగులకు, పెన్షనర్ల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. బుధవారం కోరుట్ల డివిజన్ కేంద్రం లో పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ స్థాయి సమావేశం జరిగింది. కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఒక్క పైసా భారం పడని డిమాండ్స్ ను సైతం సర్కారు పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. ఆగస్టు నెలాఖరు లోగా పీఆర్సి ప్రకటించడం, అన్ని కార్పొరేట్ ఆసుపత్రు ల్లో నగదు రహిత వైద్యం, నూతన హెల్త్ కార్డుల జారీ తో సహా తమ అన్ని డిమాండ్లపై నిర్ణయం ప్రకటించక పోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి.హన్మంత్ రెడ్డి కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, కోశాధికారి ఎన్. లక్ష్మి నారాయణ,ఉపాధ్యక్షులు ఎం. డీ. సైఫోద్దీన్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జలసిరి పనుల పురోగతి పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపట్టిన జలసిరి పనుల పురోగతిని అడిషనల్ కలెక్టర్ బి. రాజగౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న జలసిరి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల ప్రస్తుత స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, భూగర్భ జలాల పెంపు, రైతులకు ప్రయోజనం చేకూరేలా జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ రఘువరన్, ఎంపీడీవో రామకృష్ణ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

-కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ ప్రజా చైతన్య యాత్ర

-దేశ సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపణ

-సెప్టెంబరు 1న ఢిల్లీలో బీజేపీ హటావో.. దేశ్‌కి బచావో

- సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



గోదావరిఖని, ప్రభాత వార్త:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టి, ప్రజా అనుకూల ప్రత్యామ్నాయ విధానాల కోసం ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ చేపట్టిన దేశవ్యాప్త ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం రామగుండం ఎల్‌బీనగర్‌లోని సీపీఐ జెండా వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి యాత్రను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తోందని సదానందం విమర్శించారు. కులం, మతం పేరుతో ప్రజల మధ్య విభజన సృష్టించడం ద్వారా సామాజిక ఐక్యతను దెబ్బతీస్తోందని ఆరోపించారు. ప్రజల జీవన సమస్యలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం వాటి నుంచి దృష్టి మళ్లించేందుకు విభజన రాజకీయాలను ఆశ్రయిస్తోందని అన్నారు.విద్యా రంగంలో నెలకొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమవుతోందని సదానందం అన్నారు. పరీక్షలు, నియామకాల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు విద్యార్థులు, నిరుద్యోగ యువతలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. విద్య ప్రతి ఒక్కరి హక్కుగా మారాలని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని సదానందం అన్నారు. మరోవైపు దేశ సంపద, సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను కేంద్రం అవలంబిస్తోందని ఆరోపించారు. కార్మికులు, రైతులు, మహిళలు, యువత ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని సదానందం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించి, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడమే యాత్ర లక్ష్యమన్నారు. ‘బీజేపీ హటావో.. దేశ్‌కి బచావో’ నినాదంతో సెప్టెంబరు 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సభను విజయవంతం చేసేందుకు ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య అధ్యక్షత వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్, గౌతమ్, గోవర్ధన్, నగర కార్యదర్శి కే.కనకరాజ్, నగర కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, ఓదమ్మ, శనిగరపు చంద్రశేఖర్, అన్నం లక్ష్మీనారాయణ, ఎజ్జు రాజయ్య, రాణవేణి సుధీర్, బంగారం చంద్రయ్య, కలువల జగన్, ఆశాల రమ, బూడిది మల్లేష్, పోతురాజు నాగరాజు, కళ్లపెల్లి నవీన్, ఆసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి : టి ఎస్ పీఆర్‌టీయూ

మంథనిరూరల్ ప్రభాతవార్త: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి పీఆర్‌సీని ప్రకటించాలని పీఆర్‌టీయూ పెద్దపల్లి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గత మూడేళ్లుగా పీఆర్‌సీ లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోతున్నారని సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం మంథని మండలంలోని వివిధ పాఠశాలల్లో పీఆర్‌టీయూ-టీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ-టీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే పీఆర్‌సీని ప్రకటించాలని కోరారు. పీఆర్‌సీ అమలులో జాప్యం కారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు అందరూ ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి పాల్గొనాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షుడు ఎగడి నురేష్, ప్రధాన కార్యదర్శి పచ్చిక స్వరూప, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొమురయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మచ్చుపేట పాఠశాలకు లైబ్రరీ బుక్ ర్యాక్, బ్లాక్‌బోర్డు పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త: పుట్టిన ఊరిపై ఉన్న మమకారంతో డాక్టర్ అరకటి రవీందర్ యాదవ్ నాగలక్ష్మి దంపతులు ముత్తారం మండలంలోని మచ్చుపేట ప్రాథమిక పాఠశాలకు లైబ్రరీ బుక్ ర్యాక్, బ్లాక్‌బోర్డును విరాళంగా అందజేశారు. ఈ మేరకు బుధ వారం లైబ్రరీ బుక్ ర్యాక్, బ్లాక్‌బోర్డును ప్రధానోపాధ్యాయురాలు శారదకు అందించారు. విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్ అని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయురాలు రమ్య, అంగన్‌వాడీ టీచర్ కళావతి, ఆశా వర్కర్ లతా, మాజీ సర్పంచ్ మెడగోని సతీష్, గ్రామ పెద్దలు తాళ్లపెల్లి యుగంధర్, బక్కతట్ల చంద్రశేఖర్, బక్కతట్ల కుమార్, తోడేటి నాగరాజ్, ఎంఆర్‌సీ గొర్ల కుమార్, వార్డు సభ్యుడు సాగర్, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంద్రుపట్ల సునీల్ రెడ్డి

మంథని ప్రభాతవార్త: ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే విధంగా జాతీయ సమగ్రతను కాపాడే విధంగా చైతన్యం తీసుకురావడం కోసమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టుతున్నట్టు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిగారు పాల్గొని జెండా ఊపి ర్యాలీ ని ప్రారంబించారు గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు మంథని పుర వీదూలగుండా భారీ జాతీయ పతకం తో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూమన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచనల మేరకు మంథని పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించడానికి, జాతీయ సమగ్రతను అస్తిత్వాన్ని కాపాడం కోసం దేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకురావాలని దృఢ సంకల్పంతో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు నివ్వడం జరిగిందన్నారు.. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్, సుమారు వేయికి పైగా అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులతో ముత్తారం ఎంపీడీవో సమీక్ష

కొత్త పింఛన్లు, తాగునీరు, పారిశుధ్యంపై చర్చ

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీబీజీ ఆర్ ఎం జీ సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేయూత కొత్త పింఛన్లు, జలసిరి ఫార్మ్ పాండ్ పనులు, జీ ఎస్ ఏ పీ, జీపీడీపీ, లేబర్ రిపోర్టు, పారిశుధ్యం, మిషన్ భగీరథ తాగునీరు, పైప్‌లైన్ సమస్యలపై చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.సమావేశంలో సర్పంచులు, ఎంపీవో, పంచా యతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



భారత దేశ స్వాతంత్ర్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మండలంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బుధవారం అతిథిగా మందారపు రత్నాకర్ ఏఐఎస్ఎఫ్ శ్వేతాఅరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం 1936ఆగస్టు12న ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్ 91 వసంతాలు పూర్తి చేసుకుందని భారత దేశానికి స్వాతంత్రం కావాలని ఆనాడు దేశ వ్యాప్తంగా విద్యార్థులను సంఘటితం చేసి బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్రం రావడానికి ఏఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న చరిత్ర ఏఐఎస్ఎఫ్ కి ఉన్నదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం మద్దతు తెలిపి ఉద్యమించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, చదువు పోరాడు చదువుకే పోరాడు అని నినాదంతో విద్యలో అందరికీ సమాన అవకాశాలు రావాలని వాళ్లకు ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అలుపెరుగని పోరాటం నిర్వహిస్తున్న చరిత్ర ఏఐఎస్ఎఫ్ కు ఉందని, విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, పాలక ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేసి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, స్వాతంత్రం కోసం ఉద్యమించిన సంఘం ఏఐఎస్ఎఫ్ లో నూతన విద్యార్థులు చేరాలని రత్నాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఎండి అజీమ్, కార్యదర్శి రౌతు అవినాష్, రోహిత్, కార్తీక్, సిద్ధూ, హర్ష, నివాస్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

ఎన్టీపీసీ గేట్ వద్ద కరపత్రం విడుదల

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఏఐటీయూసీ నాల్గవ జిల్లా మహాసభలు ఆగస్టు 20న సుల్తానాబాద్‌లో నిర్వహించనున్న సందర్భంగా ఎన్టీపీసీ నంబర్-2 గేట్ వద్ద బుధవారం మహాసభల కరపత్రాన్ని ఏఐటీయూసీ నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడుతూ కార్మిక హక్కులు, కార్మిక చట్టాల పరిరక్షణ కోసం మహాసభలో చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మహాసభలకు కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో రెడ్డపాక లక్ష్మణ్, నాంపాని శంకర్, సత్యనారాయణ, అర్జున్, నారాయణరెడ్డి, రవి, వేణు, శ్రీనివాస్, సదానందం, శ్యామ్‌చారి, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై క్షేత్రస్థాయి పరిశీలన

మంథని రూరల్ ప్రభాతవార్త:మండలం లోని కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ కీర్తన బుధవారం హర్ ఘర్ జల్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని తాగునీటి సరఫరా వ్యవస్థ, పైప్‌లైన్ నిర్వహణ, నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించడంతో పాటు వివిధ వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించారు..గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ముసుకుల కృష్ణవేణి చంద్రు పద్మ కావాటి రజిత గ్రామ కార్యదర్శి కేశెట్టి మధుకర్,సైట్ ఇంజనీర్ లక్ష్మణ్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఆగస్టు 31న నిజామాబాద్‌లో పాంచజన్య సభ

- టిఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డా.రఘు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో ఆగస్టు 26న నిర్వహించాల్సిన పాంచజన్య సభను ఆగస్టు 31కి వాయిదా వేసినట్లు తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రఘు బుధవారం తెలిపారు. మిలాదు ఉల్ నబి పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సభ తేదీని మార్చినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పాంచజన్య సభను విజయవంతం చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సభ ఇన్‌చార్జ్ డాక్టర్ రఘు ముఖ్య అతిథిగా హాజరై సభ ఏర్పాట్లపై కార్యకర్తలతో చర్చించారు.సభకు ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించడం, ఏర్పాట్లను వేగవంతం చేయడం, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచడం



వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి పాంచజన్య సభను విజయవంతం చేయాలని డాక్టర్ రఘు సూచించారు.ఆగస్టు 31న జరిగే సభకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేసి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో అజార్ భాయ్‌తో పాటు తెలంగాణ రక్షణ సేన ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగాభారతీయ జనతా పార్టీ మెట్పల్లి మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాజు పాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు గ్రామంలో బుధవారం ఘనంగ తిరంగా ర్యాలీని దేశభక్తి నినాదాలు చేస్తూ నిర్వహించారు.ఈసందర్భంగా రాజ పాల్ రెడ్డి మాట్లాడుతూ..భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, దీని ద్వారా దేశ ప్రజలలో దేశభక్తిని పెంపొందిస్తుందని, జాతీయ జెండా దేశభక్తికి, జాతీయ ఐక్యతకు చిహ్నమని, ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని కోరారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేడివల్మల రవి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కాటిపల్లి సురేష్ రెడ్డి,బీజేవైఎం.



మండల అధ్యక్షులు చిలువేరి మల్లేష్ యాదవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రవీందర్, పాటి మీది తండా సర్పంచ్ హపవత్ రాజు,ఆత్మనగర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, బీజేవైఎంనాయకులు చుక్క సాగర్,నాయకులు కొట్టాల శ్రీనివాస్,మొండి భూమేష్, బత్తుల సంజీవ్,కుంట సాయిరెడ్డి, కానకట్టు దర్మేందర్,శ్రీకాంత్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు

మెట్‌పల్లిలో కాకతీయ టయోటా గ్రామీణ మహోత్సవ్ మేళా

- ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట వద్ద కాకతీయ టయోటా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా గ్రామీణ మహోత్సవం, ఎక్స్చేంజ్ మేళ కార్యక్రమాన్ని బుధవారం మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు టయోటా వాహనాలపై అవగాహన కల్పించడంతో పాటు, పాత వాహనాలను ఎక్స్చేంజ్ చేసుకునేందుకు ఈ మేళా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్,



11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, మెట్‌పల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, ఎల్మీ రవి, కాకతీయ టయోటా సిబ్బంది, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందింపజేస్తాయి

- సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు

మెట్‌పల్లి కల్చరల్, ప్రభాతవార్త:

క్రీడలు ఆడటం వల్ల స్నేహభావం పెరుగుతోందని మెట్ పల్లి ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్ని బుధవారం ఆయన జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతోగానో ఉపయోగపడతాయని అన్నారు. పోటీల్లో మాత్రమే కాకుండా క్రీడలని రోజువారీ కార్యక్రమాల్లో కూడా భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, క్రీడా కార్యదర్శి నీరటి రమణ



న్యాయవాదులు వడ్డేపల్లి శ్రీనివాసన్, కంతి మోహన్ రెడ్డి, పుప్పాల రాంభూపాల్, పోలకొండ దయాకర్ వర్మ, గడ్డం శంకర్ రెడ్డి, బోడ లక్ష్మణ్, ఒజ్జెల శ్రీనివాస్, అలుముల రాంబాబు, తెడ్డు ఆనంద్, ద్యావని సత్యనారాయణ, చింతకుంట శంకర్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెట్ పల్లి ఎస్సై

- గన్‌ఫైరింగ్ కేసు ఛేదనలో ప్రతిభకు జిల్లా ఎస్పీ ప్రశంసలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కీలక కేసులను సమర్థవంతంగా ఛేదించిన మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ ని జగిత్యాల జిల్లా ఎస్పీ అభినందించారు. ఇటీవల జరిగిన గన్‌ఫైరింగ్ కేసును చాకచక్యంగా దర్యాప్తు చేసి ఛేదించడంలో ఎస్సై కీలక పాత్ర పోషించడంతో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బుధవారం ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ ఎలాంటి అధికారులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ఇటీవల మెట్ పల్లి పట్టణంలో చోటుచేసుకున్న గన్‌ఫైరింగ్ ఘటనపై వేగంగా స్పందించిన ఎస్సై ఆధారాలను సేకరించి, నిందితులను గుర్తించడంలో కీలకంగా వ్యవహరించారు. కేసును సమర్థవంతంగా ఛేదించినందుకు ఎస్సైకి జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

మెట్‌పల్లి వార్త

ప్రయాణ ప్రాంగణంను సందర్శించిన డిపో మేనేజర్

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్



ను మెట్పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ డి.హరి గ్రామపంచాయతీ సర్పంచ్ గత ఎనిమిది నెలలు గా ఆహ్వానం మేరకు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ప్రయాణ ప్రాంగణంలోని గుంతలు పూడ్చి వేయించామని,అలాగే విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్ సమస్యలు తీర్చాలని,అదనం గా ఒక ట్రిప్ బస్ నడిపించాలని కోరారు.సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని డిపో మేనేజర్ హరి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో టి.ఐ.త్రీ నాగన్న, వార్డు సభ్యులు మహమ్మద్ షబ్బీర్,నాయకులు ఎదులపురం శంఖర్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్‌కు మెడికల్ అసోసియేషన్ సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ ను మెట్‌పల్లి మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బండారి విజయకృష్ణ, కోశాధికారి చిలివేరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గరిపల్లి సాగర్, సామర్ల గోవర్ధన్, కార్యవర్గ సభ్యులు జోగ రఘురాం, నాగరాజ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కుస్తాపూర్‌లో గ్రామదేవతలకు జలాభిషేకం

మల్లాపూర్, ప్రభాతవార్త: మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో గ్రామదేవతలకు జలాభిషేకం కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విడిసి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇంటికొకరు చొప్పున మొగిలిపేట శివారులోని గోదావరి నదికి వెళ్లి పవిత్ర స్నానాలు ఆచరించారు.అనంతరం గోదావరి జలాలను బిందెలలో నింపుకొని కాలినడకన కుస్తాపూర్ గ్రామానికి చేరుకున్నారు. గ్రామ శివారులోని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, డప్పు చప్పుళ్లు, గంగపుత్రుల గొల్లెం విన్యాసాల మధ్య గోదావరి జలాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామదేవతలకు పవిత్ర గోదావరి జలాలతో జలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్ల రాజేశ్వర్, ఉపసర్పంచ్ సరికెల మహిపాల్, పంచాయతీ కార్యదర్శి నోముల నారాయణరెడ్డి, వార్డు సభ్యులు, అన్ని కుల సంఘాల పెద్దమనుషులు, సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వెంకటేశం కుటుంబానికి బిఆర్ఎస్ అండ... కేటీఆర్

- పాప చదువు, భవిష్యత్తు బాధ్యత నాదే.. సొంత ఖర్చులతో ఇల్లు నిర్మిస్తాం
- సామాన్యులను రాజకీయాలకు బలిపశువులను చేయడం దుర్మార్గం
- కేసు దర్యాప్తులో అసలు సూత్రధారులను బయటకు తీయాలి
- స్టేషన్ బెయిల్‌పై అనుమానాలు..
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల బ్యూరో,ప్రభాతవార్త:



రాజకీయ లబ్ధి కోసం సామాన్య ప్రజలను బలిపశువులుగా మార్చడం అత్యంత హేయమైన చర్య అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా, బుధవారం ఆయన నివాసానికి వెళ్లిన కేటీఆర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటేశం భార్య, తల్లి, 11 ఏళ్ల కుమార్తెను ఓదార్చి, పార్టీ తరఫున తక్షణ ఆర్థిక సాయం అందించారు. తండ్రి కోసం ఎదురుచూస్తూ వెంకటేశం 11 ఏళ్ల కుమార్తె (5వ తరగతి) మూడు రోజులుగా అన్నం కూడా తినలేదని కుటుంబ సభ్యులు చెప్పడంతో కేటీఆర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "నాన్న రాలేదని ఆ చిన్నారి అల్లాడిపోతుంటే మనసున్న ఏ మనిషికైనా కళ్లల్లో నీళ్లు తిరగక మానవు" అని ఆవేదన వ్యక్తం చేశారు. పాప భవిష్యత్తుకు పూర్తి భరోసా ఇస్తూ.. ఆమె పేరిట రూ. 3 లక్షలు ఫిక్స్డ్ డిపాజిట్ చేశామని, మేజర్ అయిన తర్వాత ఆ సొమ్ము అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే, స్కూల్ కరస్పాండెంట్‌తో మాట్లాడి 10వ తరగతి వరకు మరియు ఆపై ఎంత వరకు చదువుకోవాలనుకున్నా పాఠశాల, కళాశాల ఫీజులు, ఇతర ఖర్చులన్నీ తన సొంత నిధుల నుంచే భరిస్తానని మాటిచ్చారు.

ప్రభుత్వం ఇవ్వకపోతే మేమే ఇల్లు కట్టిస్తాం

వెంకటేశం కుటుంబం ఇబ్బందికరమైన పరిస్థితుల్లో నివసిస్తోందని, నివాస గృహం మంజూరు చేయాలని గతంలో కాంగ్రెస్ నాయకులను వేడుకున్నా నెలల తరబడి తిప్పించుకున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో స్వయంగా మాట్లాడినట్లు తెలిపారు. "కుటుంబానికి వెంటనే ప్రభుత్వం తరఫున ఇల్లు మంజూరు చేయండి. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వలేని



పరిస్థితి ఉంటే బిఆర్ఎస్ పార్టీ తరఫున మేమే సొంతంగా ఇల్లు నిర్మించి ఇస్తాం.. కానీ మా ప్రయత్నానికి ప్రభుత్వం అడ్డుపడకూడదు" అని కలెక్టర్‌కు స్పష్టం చేసినట్లు వెల్లడించారు.ఈ ఘటనలో ఐదుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెబుతున్నప్పటికీ, కేవలం ఇద్దరిని మాత్రమే రిమాండ్‌కు పంపి, మిగతా ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై కేటీఆర్ పలు అనుమానాలు వ్యక్తం చేశారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే యత్నం కూడా జరిగిందని ఆరోపించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పోలీసులు పారదర్శకంగా దర్యాప్తు జరిపాలని, చిన్న పాత్రధారులను మాత్రమే కాకుండా, ఈ కుట్ర వెనుక ఉన్న అసలు సూత్రధారులను, స్థానిక నాయకులను చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి స్థాయి న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బోల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గీతకార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం,వి రమణ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం,వి రమణ అన్నారు.ఈ మేరకు గీతనాల చైతన్య బస్సు యాత్ర తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చేరుకోగా కందుకూరి రామా గౌడ్ ఆధ్వర్యంలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర కు గౌడ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు యం.వి.రమణ మాట్లాడుతూ గీత కార్మికుల పెన్షన్ 4 వేలు చేస్తామని చేయడం లేదని అన్నారు.ప్రమాద ఎక్స్ గ్రేషియా 10 లక్షలు ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు.వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఇవ్వాల్సిన 20 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినప్పటికీ ఇవ్వడం లేదని ఆరోపించారు.50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీదరఖాస్తులు స్వీకరించడం లేదని అన్నారు.తాటి, ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని,నీరా,తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు.బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25 కోట్లు సంక్షేమానికి కేటాయించిన 67 కోట్లు ను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు.గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు.ఆగస్టు 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,యాత్ర బృందం సభ్యులు సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి,గౌడ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పులి లక్ష్మీ ప్రతి,ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్,దళిత బహుజన జిల్లా కన్వీనర్ కందుకూరి రామ గౌడ్,గౌడ సంఘం మండల అధ్యక్షుడు బత్తిని మల్లేశం గౌడ్, సుద్దాల కరుణాకర్,నాయకులు రంగు ప్రసాదు, సుద్దాల దేవదాసు,వెంకటేష్,గోనెపల్లి శేఖర్,వంగ గోపాల్,రాగుల మధు,మల్లెల వెంకటేష్, భైర గోని దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకై గౌడ కల్లుగీతన్నలు పోరాటాలకు సిద్ధం కావాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ అన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో యాత్ర బృందం సభ్యులు బూడిది గోపి అధ్యక్షతన జరిగిన అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర కు ఘన స్వాగతం పలికారు. రమణ మాట్లాడుతూ గీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు ఇస్తామని, నెల రోజులలో అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో తెలిపిన నేటి వరకు అమలు చేయలేదన్నారు . తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. నీరా ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో యాత్ర బృందం సభ్యులు వెంకట మల్లయ్య, వెంకన్న , కుమార్ సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్స్ బుర్ర నారాయణ, బొలగం వైష్ణవి నాగరాజు బుర్ర మల్లికార్జున్ , సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సిరిసిల్ల వార్త



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారత స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లను అదనపు కలెక్టర్, అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయిస్తున్నామని తెలిపారు. డయాస్, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, సౌండ్ సిస్టం, అవసరమైన మేర కుర్చీలు, త్రాగునీటి సరఫరా వంటి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సిరిసిల్ల శ్రీధర్ బాబు, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హర్‌ఘర్ తిరంగార్యాలీ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్‌రావ్ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జెడ్పిఎస్ విద్యార్థులతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ మేరకు విద్యార్థులు జాతీయ జెండాలను చేతిలో పట్టుకొని,దేశభక్తి నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తి,తిరంగా పట్ల గౌరవం పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు.ప్రతి ఒక్కరూ బిజెపి బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు, చింతల్ తాన సర్పంచ్ గుర్రం అనసూర్య, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కోస్నె వినయ్,ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్,భాస్కర్ గుర్రం మహేందర్, సురుకోండి తిరుపతి రెడ్డి,కర్రోల్ల బాలకిషన్,బొజ్జ తిరుపతి, బొజ్జ అజయ్, రెడ్డిమల్ల శ్యాం ప్రసాద్, జలపతి కృష్ణ,చిట్టినేని రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కు ఉపాధ్యాయ సంఘాల వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోసం స్థానిక తహసీల్దార్ సురేష్ కుసంఘాల నాయకులు బుధవారం వినతిపత్రం అందించారు.భోజన విరామ సమయంలో ఉపాధ్యాయ మరియు విద్యారంగ సమస్యలు సత్వర పరిష్కారం కోసమే మెమోరాండం సమర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తూముకుంట నరేందర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, సుద్దాల రమేష్, ఆడెపు, లావుడియా శ్రీనివాస్,కాసారపు కృష్ణారెడ్డి,వేముల అశోక్ రెడ్డి,పత్తి వంశీధర్ రెడ్డి,సుద్దాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణ, శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:







సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాల పరిస్థితి, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్లు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల నిర్వహణ, ట్రాఫిక్ అమలు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ, విచారణా వ్యవస్థను వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం ,ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో పెంచేలా కృషి చేయాలి అన్నారు. మహిళా భద్రత, మత్తు పదార్థాల నివారణ , చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్‌లో విజబుల్ పోలీసింగ్ పెంచాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పనిచేయాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో భాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, యువత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూవివాదాలు, పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీషీట్లు ఓపెన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,రాములు, రవికుమార్ ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్,శ్రీనివాస్,కరుణాకర్, రాజ్ కుమార్,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వేణు, సైదులు,ఎస్.ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రీస్కూల్ టీచర్లకు ప్రత్యేక అవసరాల పిల్లల హ్యాండ్‌బుక్ రూపకల్పన : అట్ల శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:



సమగ్ర శిక్ష తెలంగాణ మరియు యూనిసెఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమగ్ర విద్య వర్క్‌షాప్‌లో కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు అట్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ప్రత్యేక అవసరాలున్న పిల్లల కోసం ప్రీస్కూల్ మరియు అంగన్ వాడీ ఉపాధ్యాయులకు ఉపయోగపడే హ్యాండ్‌బుక్‌ను రాష్ట్రంలోని ఎంపికైన ప్రత్యేక విద్య నిపుణులు, యూనిసెఫ్ ప్రతినిధులు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సభ్యులు కలిసి రూపొందిస్తున్నట్లు అట్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయులకు సులభంగా అర్థమయ్యే విధంగా హ్యాండ్‌బుక్‌ను సరళీకరించడం అవసరమని సూచించారు. చిన్నారుల్లో అభివృద్ధి లోపాలను ముందుగానే గుర్తించే విధానాలు, తల్లిదండ్రుల కౌన్సిలింగ్, సమగ్ర తరగతి గది నిర్వహణ, భావోద్వేగ సహాయం అలాగే గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయగల ప్రాక్టికల్ కార్యకలాపాలపై విలువైన సూచనలు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా అంగన్‌వాడీ మరియు ప్రీస్కూల్ ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా హ్యాండ్ బుక్‌ను తక్కువ అధ్యాయాలతో, ఎక్కువ ప్రాయోగిక అంశాలతో రూపొందించాలని సూచించారు.ఈ వర్క్‌షాప్‌లో రాష్ట్ర ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ విక్రమ్, పెడగాగి కోఆర్డినేటర్ భాస్కర్, యూనిసెఫ్ ప్రతినిధులు బృంద పిళ్లై, నీలేష్ కుమార్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ల నిర్వహణపై డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాత సమీక్ష

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో బుధవారం జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.సుజాత అధ్యక్షతన జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ, కమిషనర్,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్లకు హెచ్చరిక నోటీసులు జారీ చేయడం గురించి వివరించారు.స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రతి నెలా ఫార్మ్ "ఎఫ్" వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో పొందుపరచడమే కాకుండా, ప్రతి నెలా 5వ తేదీ లోపు సంబంధిత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు.సమావేశం ప్రారంభంలో మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి జిల్లా సలహా సంఘ సభ్యులకు స్వాగతం పలికి,స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కోసం అమలులో ఉన్న నియమ నిబంధనలపై కమిటీతో చర్చించారు.ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 84 స్కానింగ్ సెంటర్లు అధికారిక అనుమతి పొంది నడుస్తున్నాయని ఆయన వివరించారు.ఈ సమావేశంలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ,డాక్టర్ విశ్వభారతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దీపక్ రెడ్డి,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి తౌటు రామచంద్రం, హెచ్ఈఓ అనుగంటి రాజేశం, హెల్త్ ఎడ్యుకేటర్ రవీందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో విద్యార్థి ఎన్నికలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో విద్యార్థి ఎన్నికలను నిర్వహించారు. సాధారణ ఎన్నికల తరహాలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల్లో హెడ్ గర్ల్‌గా వి. అక్షర, హెడ్ బాయ్‌గా సీహెచ్. లోకేష్ విజయం సాధించారు. స్పోర్ట్స్ కెప్టెన్‌గా రాంచరణ్ ఎంపికయ్యారు. అదేవిధంగా రవీంద్రనాథ్ ఠాగూర్, శకుంతలాదేవి, సీవీ రామన్, అబ్దుల్ కలాం గ్రూపులకు కెప్టెన్లుగా శ్రీనిధి, వైష్ణవి, సుశాంత్, వర్షిత్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను అభినందించారు. పాఠశాలలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, విద్యార్థుల బాధ్యతలు, నాయకత్వ లక్షణాలపై వారికి వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



డ్రగ్స్ వ్యసనంతో భవిష్యత్తు పతనం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



డ్రగ్స్ వ్యసనం బారిన పడితే విద్యార్థుల భవిష్యత్తు పతనమవుతుందని బ్రహ్మకుమారి ప్రజాపిత ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వీఏఓ చంద్రకళ అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వ్యసనం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆవిడ మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలని సూచించారు. 15 నుండి 22 సంవత్సరాల మధ్య గల యువత ఎక్కువగా మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని, దీనిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటామని బాలికలచే ప్రతిజ్ఞ నిర్వహించారు. డ్రగ్స్ వినియోగాన్ని నిర్మూలించే విధంగా రూపొందించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి రెడ్డి, అధ్యాపకులు కే.తిరుపతి, రాజయ్య, జగన్, సునీత, సుమేరా, శ్రీలత, స్వరూప, సాయి శిల్ప, ఆయేషా, రాగలహరి, అతియా, లైబ్రేరియన్ అంబేద్కర్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్


జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హనుమాజీపేట గ్రామానికి చెందిన తుమ్మల హేమంత్‌కు మంజూరైన 60 వేల విలువైన సీఎం సహాయ నిధి చెక్కును, లింగంపేటకు చెందిన ఆవునూరి రాజుకు మంజూరైన 1 లక్ష 20 వేల చెక్కును బుధవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఆపద సమయంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు దామోదర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ ఎల్ ఎన్ ప్యానల్ ఇన్స్ పెక్షన్ టీం నిబంధనల ప్రకారం నియమించాలి.

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



జగిత్యాల జిల్లాలో ఏర్పడిన ఎఫ్ ఎల్ ఎన్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం నియామకాలను గతంలో మాదిరిగానే నిబంధనలకు అనుగుణంగా రాత పరీక్ష నిర్వహించి నియామకాలు చేపట్టాలని, గత విద్యా సంవత్సరం పనిచేసిన ఇన్స్పెక్షన్ టీం లకు రవాణా భత్యాలను చెల్లించాలని జిల్లా విద్యాధికారి కే. రాముకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవేల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ లు వినతి పత్రం అందజేశారు.

సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్ , ప్రభాతవార్త:



2025-26 వానకాలం, రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, రైస్ మిల్లర్లను ఆదేశించారు. సీఎంఆర్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, సంబంధిత గోదాముల్లో భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బుధవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి నర్సింగరావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్‌తో కలిసి రైస్ మిల్లర్లతో సీఎంఆర్ డెలివరీ ఎఫ్ సిఐ గోదాంఖాళీ చేసే అంశంపై సమీక్ష నిర్వహించారు. రబీ సీజన్‌కు సంబంధించి మిల్లులకు కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు పూర్తయిన సీఎంఆర్ డెలివరీ, మిగిలిన పరిమాణం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తికానిచోట సీఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని త్వరగా ముగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎఫ్‌సీఐ గోదాములకు సీఎంఆర్ బియ్యాన్ని తరలించే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైల్వే వ్యాగన్లు అందుబాటులోకి వచ్చిన వెంటనే రైస్ బ్యాగులను తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదాముల్లో సీఎంఆర్ బియ్యాన్ని భద్రపరిచే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జీఆర్ఎంబీ ఎజెండా నుంచి ప్రాజెక్టులను తొలగించాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ఈనెల 18న హైదరాబాద్‌లో జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు 18వ సమావేశ ఎజెండా నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టులను వెంటనే తొలగించాలని మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లోని గంగుల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో అన్ని చట్టబద్ధమైన అనుమతులతోనే ప్రాజెక్టులను నిర్మించినట్లు స్పష్టం చేశారు. తెలంగాణలోని 7 ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి ఎజెండా పంపడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏవిధంగా స్పందిస్తారో ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని అడుగుతుంటే కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మోనం వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. వెంటనే ఎంపీలందరూ డిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి జీఆర్ఎంబీ ఎజెండా నుంచి ప్రాజెక్టులను తొలగించేలా గట్టిగా కొట్లాడాలని సూచించారు. ఈనెల 18లోగా ప్రాజెక్టులను ఎజెండా నుంచి తొలగించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

సరైన చికిత్సతో మూత్రపిండ వ్యాధి నివారణ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్

ఫిజిషియన్ డా.అరుణ్ పొన్న

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :



ఉత్తర తెలంగాణలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (సికెడి) పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించేందుకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని హైదరాబాద్ స్టార్ హాస్పిటల్స్ సీనియర్ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ అరుణ్ పొన్న సూచించారు. కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పెద్దలలో సుమారు 7.4 శాతం మందికి మూత్రపిండాల పనితీరు తగ్గినట్లు ఐసిఎంఆర్ నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు. అధిక రక్తపోటు, మధుమేహం, పెయిన్‌కిల్లర్ల అధిక వినియోగం, వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం సికెడి తీవ్రతకు ప్రధాన కారణాలని తెలిపారు. ప్రారంభ దశలోనే గుర్తించేందుకు బీపీ, రక్తంలో చక్కెర, సీరమ్ క్రియాటినిన్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. కిడ్నీ మార్పిడి విషయంలోనూ ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని, బ్లడ్ గ్రూప్ సరిపోని సందర్భాల్లో ఏ, బి, ఓ ఇన్‌కంప్యాటిబుల్ ట్రాన్స్‌ప్లాంట్, అలాగే పెయిర్డ్ కిడ్నీ స్వాప్ వంటి ఆధునిక విధానాలతో అర్హులైన రోగులకు మార్పిడి అవకాశాలను విస్తరించవచ్చని వివరించారు. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు ప్రత్యేకంగా కిడ్నీ పరీక్షలు చేయించుకోవడంతో పాటు, వైద్యుల సలహా లేకుండా పెయిన్‌కిల్లర్లను దీర్ఘకాలం ఉపయోగించకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

యూనివర్సిటీలో ఎఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:ఎఐఎస్ఎఫ్ 91 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక శాతవాహన యూనివర్సిటీలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎఐఎస్ఎఫ్ కన్వీనర్ జంగాపెల్లి వరుణ్ శివాజీ మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ 90 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో అనేక విద్యార్థి ఉద్యమాలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు సమస్యల తీర్చడమే కాకుండా వారికి రక్షణ కవచంగా ఎఐఎస్ఎఫ్ నిలుస్తూ వస్తుందని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ సమస్యల మీద త్వరలో ఎఐఎస్ఎఫ్ కార్యాచరణ రూపొందించి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్ నాయక్, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కేశవ్, లోలపు ప్రవీణ్, శంకర్, ప్రవీణ్, సాయి కిరణ్ , శ్రీకాంత్, గిరి, ప్రణీత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పంట ప్రణాళికపై రైతులకు ప్రత్యేక అవగాహన

చిగురుమామిడి, ప్రభాత వార్త :చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ అధ్యక్షతన బుధవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పున్నంచందర్ రైతులకు ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ (కంటింజెన్సీ) పంటల పైన అవగాహన కల్పించారు. వరి పంట పూర్తిగా నీటి ఆధారిత పంట చివరి వరకు నీటి అవసరం ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితులలో తక్కువ వర్షపాతం వలన పంట చివరి వరకు నీరు లభించే అవకాశం లేదు. తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలు ఐన మొక్కజొన్న, వేరుశనగ పప్పు దినుసులు పండించి లబ్ధి పొందాలని కోరడం జరిగింది. అలాగే ప్రభుత్వం ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు వివరాలు అందిస్తున్న సబ్సిడీ వివరాలను రైతులకు వివరించి, ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ మొక్క జొన్న, వేరుశనగ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ స్ప్రింక్లర్ లను అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అమృత వర్షిణి, వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య , వార్డు సభ్యులతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



పీజీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన వీసీ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న పీజీ ద్వితీయ సెమిస్టర్ పరీక్షల నిర్వహణ తీరును విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య యు.ఉమేష్ కుమార్ పరిశీలించారు.. పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ తో కలిసి విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్ష గదులను సందర్శించి, హాల్ టికెట్లు, సీటింగ్ ఏర్పాట్లు, హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, చీఫ్ సూపరింటెండెంట్లకు పలు కీలక సూచనలు చేస్తూ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు.మాల్ ప్రాక్టీస్/కాపీయింగ్ కు ఎలాంటి తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాల్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



చొప్పదండిలో నిర్వహించిన 14వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారనీ ఒక ప్రకటనలో స్కూల్ యాజమాన్యం పేర్కొన్నారు.. పూమ్‌సే విభాగంలో 6వ తరగతి విద్యార్థులు షేక్ ఆరిఫ్ పాషా, ఆసంపల్లి శ్రీమాన్, సామల యశ్వంత్ బంగారు పతకాలు సాధించగా, 5వ తరగతి విద్యార్థులు బ్రరై మాన్య షెర్లిన్, గిట్టవేని రిశ్విక్ రజిత పతకాలు సాధించారు. ఆసంపల్లి శ్రీమాన్, సామల యశ్వంత్, గిట్టవేని రిశ్విక్ అక్టోబర్ 2 నుండి 4 వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

నల్లగొండలో పోలీస్‌ల కార్డెన్ సెర్చ్

తిమ్మాపూర్,ప్రభాత వార్త :కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ గ్రా మంలో బుధవారం రూరల్ ఏసిపి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలను,అక్రమ మద్యం,గుట్కాలు వంటివి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఏసిపి మాట్లాడుతూ..సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని, సరైన నంబర్ ప్లేట్లు,ధ్రువ పత్రాలు లేని వాహనాల గు ర్తింపు,అక్రమ మద్యం,మత్తు పదార్థాలు స్వాధీనంతో పాటు ప్రజలలో భద్రతా భావన్ని పెంపొందించడం ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసిపి విజయ్ కుమార్,సిఐ బొల్లం రమేష్, ఎస్ఐలు అన్వర్, తిరుపతి, జగదీశ్వర్ తో పాటు సిబ్బం ది,తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కేసు వెనక్కి తీసుకోవాలి

కాంగ్రెస్ నేత స్వామిరెడ్డి తీరు పై భగ్గుమన్న పాత్రికేయులు

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్‌లో జర్నలిస్టుల నివేశన స్థలాలపై కోర్టులో వేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇందుకు కారకుడైన కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డిని పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట వారు గంటపాటు నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ జక్కని నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీ క్యాంప్‌లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయి. కలెక్టర్, ఆర్డీవో ఆదేశాలతో మున్సిపల్ అధికారులు హౌస్ నంబర్లు కూడా కేటాయించగా.. పాత్రికేయులు లక్షలాది రూపాయలు వెచ్చించి గృహాలు నిర్మించుకున్నారు. అయితే హుజురాబాద్ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ భర్త, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మామ అయిన కాంగ్రెస్ నేత గూడూరు స్వామిరెడ్డి కేవలం అక్కసుతోనే దీనిపై కోర్టులో కేసు వేశారని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, కార్యదర్శి కామని రవీందర్ మండిపడ్డారు. మూడేళ్లుగా ఆ కేసును ఉపసంహరించుకోకుండా జర్నలిస్టులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం శూన్యమని నిరసనకారులు వాపోయారు. కేసు విత్‌డ్రా చేయిస్తామని ప్రణవ్ బాబు ఇచ్చిన హామీ సైతం అమలుకు నోచుకోలేదని విమర్శించారు. స్వామిరెడ్డి తన నిరంకుశ వైఖరిని వీడి తక్షణమే కోర్టు కేసు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, దేవసాని ప్రియదర్శిని, సృజన, సందెల వెంకన్న, తదితర ప్రజా సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్‌కు ఘన నివాళి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



హుజురాబాద్ మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో బుధవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. భారత గ్రంథాలయ విజ్ఞాన పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని, గ్రంథాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు, పాఠకులు మాట్లాడుతూ భారతదేశంలో గ్రంథాలయాల అభివృద్ధికి, పఠనాసక్తిని పెంపొందించడానికి డాక్టర్ రంగనాథన్ జీవితాంతం చేసిన అద్భుతమైన కృషిని స్మరించుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగానే దేశవ్యాప్తంగా ఆయన పుట్టినరోజును జాతీయ గ్రంథా లయ దినోత్స వంగా జరుపుకుంటున్నామని తెలి పారు. నేటి యువత, విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు పరిమితం కాకుండా గ్రంథాల యాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ హెల్పర్ జ్యోతి, తిరునహరి రమేష్, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, సొల్లు బాబు, రంగయ్య, సత్యనారాయణవీ నారాయణ, రమేష్, శ్రీనివాస్, శేఖర్ తదితర పుస్తక ప్రియులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



విద్యారంగ, ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరిం చాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) పిలుపుమేరకు రెండవ దశ నిరసన కార్యక్రమములో భాగం గా బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జమ్మికుంట మండల తహసీల్దార్ గడ్డం సుధాకర్‌కి మెమోరండం సమర్పించారు .ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ రంగానికి చెందిన అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పి ఆర్ సి కమిషన్ రిపోర్ట్ వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఏ లను విడుదల చేయాలని, జీవో 25న సవరించి ప్రాథమిక పాఠశాలలో తరగతికో ఉపాధ్యాయుని నియమించాలని డిమాండ్ చేశారు. టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అవినాష్ మాట్లాడుతూ. సి పి ఎస్ ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.డిటిఎఫ్ మండల అధ్యక్షులు వేణుమాధవ్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టబోయే వర్క్ అడ్జస్ట్మెంట్ ఎలాంటి పైరవీలకు తావివ్వకుండా పారదర్శకంగా జరపాలని కోరారు. ఈ కార్య క్రమంలో జమ్మికుంట టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి డిటిఎఫ్ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి కె సంపత్ డిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం సదానందం డిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎం శ్రీనివాస్ పి.రాజు, పి విజెందర్ రెడ్డి ,హరీష్ కుమార్ పాల్గొన్నారు.

పిచ్చి పిచ్చి కూతలు కూస్తే ఊరుకోం జాగ్రత్త కౌశిక్ రెడ్డి

మీడియా,సోషల్ మీడియాలో హైలెట్ కావాలనే ఉద్దేశంతోనే పిచ్చి చేష్టలు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశిని కోటి



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబుకు పెరుగుతున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో రచ్చ చేశారని, పిచ్చి పిచ్చి కూతలు కూస్తే ఊరుకోం జాగ్రత్త కౌశిరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశిని కోటి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దేశిని కోటి మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేందుకు ప్రణవ్‌బాబు చొరవతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సహకారంతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అయితే ప్రణవ్‌బాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కౌశిక్‌రెడ్డి కార్యక్రమంలో వివాదం సృష్టించారని ఆరోపించారు. మంత్రులు హుందాగా వ్యవహరించాలని సూచించినప్పటికీ ఆయన తన తీరు మార్చుకోలేదని విమర్శించారు.ప్రణవ్‌బాబుపై కౌశిక్‌రెడ్డి అనుచరులు ఇష్టారీతిన విమర్శలు చేయడం సరికాదని హెచ్చరించారు. దమ్ము, ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని, వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. కౌశిక్‌రెడ్డి లాంటి నాయకుడు నియోజకవర్గానికి అవసరం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రానున్న శాసనసభ ఎన్ని కల్లో కౌశిక్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతార న్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీ లిస్తే ఆయనకు 10వేల ఓట్లు కూడా దాటే పరిస్థితి లేదని, బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కదన్నారు. గతంలో ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కార్యకర్తలు, నాయకులను పట్టించుకోని కౌశిక్‌రెడ్డిని నమ్ముకుని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడవద్దని సూచించారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, హుజురాబాద్ నియోజకవర్గంలో వొడితల ప్రణవ్‌బాబు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుశురాం రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిని రవి, మొలుగూరి సదయ్య,29వ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల రాజు, మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్, దొగ్గల భాస్కర్, ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

విలాసాగర్‌లోని పంప్ హౌస్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలోని వాటర్ పంప్‌హౌస్, సంబంధిత మున్సిపల్ స్థలాలు, పరిసర ప్రాంతాలను బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ జమ్మికుంట పట్టణానికి గతంలో త్రాగు నీరు అందించిన విలాసాగర్ వాటర్ పంప్ హౌస్ మున్సిపల్ స్థలాలను పరిరక్షించేందుకు కంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడంతో పాటు,ఆక్రమణలకు తావులేకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఆస్తుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్ స్వామి, టీపీఎస్ రమేష్, కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ ఆప్ ద్వారా రైతులకు అనేక ఉపయోగాలు

జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ప్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ ఆప్ ద్వారా రైతులకు అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట రైతు వేదిక నందు జిల్లా వ్యవసాయ అధికారి జే భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఎరువుల డీలర్లకు, వాలంటీర్లకు, రైతులకు నూతనంగా ప్రవేశపెట్టిన ప్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ యాప్ పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ యాప్ రైతులకు ఎరువుల కొనుగోలు కొరకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని జిల్లాలోని వివిధ డీలర్ల వద్ద ఉన్న స్టాకు వివరాలను దానిలో చూసుకొని వారికి అవసరమైన ఎరువులను కొనుగోలు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ యాప్ లో ఎరువులు కొనుగోలుకు ఆస్కారం ఉందని ఇప్పటికీ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోనటువంటి వారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని కోరారు. జిల్లాలో ఎరువులు తగినంత మోతాదులో నిలువలు ఉన్నాయని రైతులు వారికి అవసరమైన మేరకు నూతన యాప్ ద్వారా కొనుగోలు చేసుకోవలనీ కోరారు. రైతులు ఇప్పటివరకు కొనుగోలు చేసిన యూరియా బస్తాలు మినహాయించి మిగతా బస్తాలను నూతన యాప్ ద్వారా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు నేరుగా ఎరువుల డీలర్ల వద్దకు గాని లేదా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారి వద్దకు గాని వెళ్ళినట్లయితే వారికి ఎరువులు బుకింగ్ చేసి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.హుజురాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి సునీత మాట్లాడుతూ ఈ నూతన ఎరువుల ఆప్ ద్వారా అన్ని రకాల ఎరువులను బుకింగ్ చేసుకొనుటకు వీలు కల్పించడం జరిగిందని తెలిపారు.యాప్ ఇన్స్టలేషన్ నుండి బస్తాల బుకింగ్ వరకు విధానాన్ని వీడియో రూపంలో ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమం అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్,సాయి, అచ్యుత్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగురవేయాలి

బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి

వాకర్లకు జాతీయ జెండాల పంపిణీ, మాజీ సైనికులకు ఘన సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగురవేయాలి అని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని పిజి కాలేజ్ గ్రౌండ్ లో వాకర్లకు జాతీయ పతాకాలను బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అందజేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం సేవలందించిన మాజీ సైనికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశం కోసం సేవ చేసిన వీర సైనికులను గౌరవించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, వారిని సన్మానించుకోవడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. భారతదేశం సమానత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని అన్నారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై దేశభక్తిని చాటాలని, ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని రామగుండం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం వాకర్స్, మాజీ సైనికులతో కలిసి ‘భారత్ మాతా కీ జై,’ ‘వందే మాతరం’ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు ఎస్ గంగరాజు, ఈ శ్రీను, పి భాస్కర్, కార్తీక్, ఎం జర్మయ్య, టి రాముడు, ఎ అంబారావు, వి శ్రీనివాస్, లక్ష్మణ్ సింగ్, ఎన్ శంకర్, ఎస్ కే నజీబ్, ఎస్ సుధాకర్, శ్యాం కుమార్, నాగరాజు, సంతోష్, నరసింహులు, రాంబాబు, బి పోచన్నలతో పాటు జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బిజెపి నాయకులు కోడూరి రమేష్, పాకాల నరసింహారెడ్డి, బియ్యాల మహేందర్, కొట్టే నరేష్, బండారి శ్యామ్ పటేల్, జక్కన బాలు, ఆకునూరి రమేష్, జక్కుల ప్రవీణ్, వెల్తూరి సరిత, వెల్తూరి రాజయ్య, ఏరుకొండ తిరుపతి, మీస వికాస్, వెంకటేష్, అంజి పాల్గొన్నారు.

గోపరపల్లి గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

వివిధ ప్రాంతాల్లో నేమ్ బోర్డుల ఏర్పాటు

ఓదెల, ప్రభాతవార్త:

గ్రామ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించడంలో భాగంగా ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో వివిధ ప్రాంతాల్లో నేమ్ బోర్డులను ఏర్పాటు చేశారు గ్రామంలోకి వచ్చే ప్రజలు, సందర్శకులు, అత్యవసర సేవల సిబ్బందికి ఆయా ప్రాంతాలను సులభంగా గుర్తించేందుకు ఈ బోర్డులు ఉపయోగపడనున్నాయి.గ్రామంలోని ముఖ్యమైన ప్రాంతాలు, వీధులు, ప్రజా సౌకర్యాల గుర్తింపునకు నేమ్ బోర్డులు ఎంతగానో దోహదపడతాయని సర్పంచ్ మద్దెవేని రవి యాదవ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రజలకు మెరుగైన



సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గోపరపల్లిని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

షాపింగ్ కాంప్లెక్స్ పనుల్లో స్థానికులకు చోటు లేదా?

గోదావరిఖనిలో వెల్డింగ్ కార్మికుల ఆందోళన

పనులు దక్కక రోడ్డెక్కిన స్థానిక వృత్తిదారులు

50 ఏళ్లుగా పన్నులు చెల్లిస్తున్నా ఉపాధి దూరమని ఆవేదన

స్థానికేతర కాంట్రాక్టర్ తీరుపై కార్మికుల ఆగ్రహం

గోదావరిఖని, ప్రభాతవార్త:



అభివృద్ధి పనులు జరుగుతున్నా స్థానిక కార్మికులకు ఉపాధి దక్కడం లేదన్న ఆరోపణలు గోదావరిఖనిలో మరోసారి తెరపైకి వచ్చాయి. ప్రధాన చౌరస్తాలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనుల్లో వెల్డింగ్ పనులను స్థానికులకు అప్పగించకుండా ఇతర ప్రాంతాల వారికి అవకాశం కల్పిస్తున్నారంటూ వెల్డింగ్ కార్మికులు బుధవారం పనులను అడ్డుకున్నారు. దీంతో కాంప్లెక్స్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.రామగుండం వెల్డింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామోజు మహేశ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్మికులు అక్కడికి చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్, కార్మికుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. స్థానికంగా దశాబ్దాలుగా వెల్డింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న తమకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత పాలకులకు లేదా? అని మహేశ్ ప్రశ్నించారు. సుమారు 50 ఏళ్లుగా మున్సిపాలిటీకి పన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ ఇక్కడే జీవిస్తున్నామని తెలిపారు. అయితే స్థానికులకు పనులు ఇవ్వకుండా ఇతర ప్రాంతాల వారిని తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.రామగుండంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని పాలకులు చెబుతున్నారని, ఆ పనుల్లో ఎంతమంది స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పనులు ఎవరి బంధుగణాలకు, ఎవరి అనుచరులకు దక్కుతున్నాయో ప్రజలకు వివరించాలని కోరారు. ఇతర ప్రాంతాలకు పనుల కోసం వెళ్తే అక్కడి స్థానికులు తమ హక్కులను కాపాడుకుంటున్నారని, కానీ రామగుండంలో మాత్రం స్థానిక కార్మికుల ఉపాధిపై పట్టించుకునే వారు లేకపోవడం దురదృష్టకరమన్నారు.కాంప్లెక్స్ పనులు చేపడుతున్న స్థానికేతర కాంట్రాక్టర్‌ను వెల్డింగ్ పనులపై ప్రశ్నించగా.. ఉచితంగా పనులు చేస్తే స్థానికులకు అప్పగిస్తామని వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని మహేశ్ ఆరోపించారు. స్థానిక వెల్డింగ్ కార్మికులను కాదని పనులు ఎలా కొనసాగిస్తారో తేల్చుకుంటామని హెచ్చరించారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.స్థానిక కార్మికుల ఉపాధి సమస్యపై అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు స్పందించి తమకు మద్దతుగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో వెల్డింగ్ అసోసియేషన్ కన్వీనర్ గరిమెల శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వడ్లూరి రాజు, గౌరవ అధ్యక్షుడు డీవీ చారి, సమ్మయ్య, రామకృష్ణ, శివకృష్ణ, మల్లికార్జున్, చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగ నిలిచిన శ్రీరామాంజనేయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన సుందరగిరి ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో విషాదంలో మునిగిన కుటుంబానికి శ్రీ రామాంజనేయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సంఘం సభ్యులు ఒక క్వింటాల్ బియ్యాన్ని అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో కుటుంబానికి అవసరమైన సహాయం అందించడం ద్వారా సంఘం సభ్యులు సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న తమ వర్గ కుటుంబాలకు అండగా నిలవడమే సంఘం ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చెన్న రాములు, కార్యదర్శి కంది తిరుపతి, మరియు కుల బాంధవులు విలాసాగరం అంజయ్య, ముత్యాల రాజయ్య, చెన్న కొమురయ్య, కంది సాగర్, చెన్న లక్ష్మణ్, గజ్జెల రణధీర్, కంది విజయ్, రసమల్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

మానవత్వం చాటిన నాంపల్లి ఫౌండేషన్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో అమురాజి స్వామి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ కు తెలుపాగా ఆయన వెంటనే స్పందించి నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి ద్వారా వైద్య ఖర్చుల కోసం 5000/ రూపాయిల ఆర్థిక సహాయం అందించారు.వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన నాంపల్లి ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి కి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి ఫౌండేషన్ సభ్యులు,తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,జూలపల్లి మండలం ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనిహాస్,అబ్బా పూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,భోంగాని వీరేశం,కచ్చు భీరయ్య,కోమ్మ రాజయ్య, చొప్పరి కనుకయ్య,నల్లాల నాగరాజు,అమురాజి కోండయ్య,అమురాజి చిన్న స్వామి,నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఆరు డీఏలు.. పీఆర్సీ అమలు చేయాలి

ప్రభుత్వ ఉద్యోగులపై చిన్నచూపు వద్దు

ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు దామరపల్లి జయపాల్‌రెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులపై చిన్నచూపు తగదని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే ప్రకటించి పీఆర్సీని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు దామరపల్లి జయపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెంబర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో మెంబర్‌షిప్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే ప్రకటించడంతో పాటు పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఈహెచ్ఎస్ విషయంలోనూ ప్రభుత్వం పూర్తి వివరాలను వెల్లడించి స్పష్టత ఇవ్వాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గుండవేని జగన్, జిల్లా గౌరవ అధ్యక్షులు పాకాల విజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రమేష్‌బాబు, జిల్లా బాధ్యులు మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ ఇండియా ప్రీమియం లీగ్‌కు జూలపల్లి క్రీడాకారుడు టెక్కం సృనిక్ ఎంపిక

జూలపల్లి,ప్రభాతవార్త:



వాలీబాల్ ఇండియా ప్రీమియం లీగ్ అండర్ 21 కేటగిరిలో హైదరాబాద్ బ్లాక్ హాక్స్ టీమ్ కు జూల పల్లి క్రీడాకారుడు టెక్కం సృనిక్ ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా ఈనె14 నుండి 16 వరకు గోవాలో జరిగే ఇండియా ప్రీమియం లీగ్ క్రీడా పోటీల్లో పాల్గొను న్నాడు.సెలెక్ట్ అయిన సృనిక్‌ను జూలపల్లి సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు అమరగాని గంగాధర్, దామెర కమలాకర్ రెడ్డి,అమరగాని వెంకటేష్, భాజామియ, బొమ్మనవేణి సతీష్,ఆవుల రాజు,కొమ్మ సతీష్,కోడూరి రాజశేఖర్,రాకేష్, సాగర్, మహేష్,గ్రామ ప్రజలు అభినందించారు.

సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా విద్యార్థి నాయకుల ఎంపిక వేడుకలు

- దేశం పురోగతి సాధించాలంటే అత్యుత్తమ నాయకులు అవసరం
- సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



దేశం పురోగతి సాధించాలంటే అత్యుత్తమ నాయకులు అవసరం, ఆ దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని సిద్ధార్థ విద్యసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు మండలంలోని ఇంగ్లీష్ మీడియం సిద్ధార్థ హై స్కూల్లో బుధవారం రోజున వివిధ హౌస్ విభాగాలకు చెందిన విద్యార్థి నాయకులను ఎంపిక చేసే కార్యక్రమం జరిగింది. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి కి వివిధ హౌస్ విభాగాలకు చెందిన విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ శ్రీపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలను అందజేసి, వారిని అభినందించారు. గత విద్యా సంవత్సరం అన్ని రకాల పరీక్షలలో మంచి మార్కులు సంపాదించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు డిఎన్ఆర్ స్కాలర్షిప్ చెక్కును అందజేశారు. దీనితోపాటు మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశం పురోగతి సాధించాలంటే అత్యుత్తమ నాయకులు ఈ దేశానికి అవసరం అన్నారు.అలాంటి నాయకులు తయారు కావాలంటే మంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని, అలాంటి నాయకులను తయారు చేసే వేదిక పాఠశాలనే కావాలని అన్నారు.అలా ఎంపిక కాబడిన స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ బాయ్,స్పోర్ట్స్ గర్ల్,కల్చరల్ లీడర్, హౌస్ కెప్టెన్స్,వైస్ కెప్టెన్స్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్,పేరెంట్స్, టీచర్స్,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

మల్యాల లో హోరెత్తించిన హర్ ఘర్ తిరంగా యాత్ర

త్రివర్ణ పతాకాలతో ఉత్సాహంగా బైక్ ర్యాలీ

మల్యాల, ప్రభాతవార్త:





మల్యాల మండల కేంద్రంలో బుధవారం హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, విద్యార్థులు భారీ త్రివర్ణ పత్నాక తో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీ ప్రారంభించగా, వివిధ పార్టీల నాయకులు, యువకులు జాతీయ జెండాను చేత పట్టుకుని భారత్ మాతాకీ జై నినాదాలతో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు స్టేజి వరకు భారీ ఎత్తు బైక్ ర్యాలీ నిర్వహించారు, దీంతో పట్టణంలోని వీధులు జాతీయవాదం, దేశభక్తి గీతాలతో హోరెత్తాయి,కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ, మన జెండా మన గౌరవం ప్రతి ఇంట జాతీయ జెండాను ఎగురవేసి ప్రతి హృదయంలో దేశభక్తి భావనను పెంపొందించడమే ఈ హర్ గర్ లక్ష్యమని, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంట త్రివర్ణ పతకాన్ని ఎగర వెయ్యాలన్నారు, కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వేణు, మల్యాల మండలం బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం, కరీంనగర్ వన్ హాస్పిటల్ అధినేత, జిల్లా నాయకులు మర్రి మహేష్ రెడ్డి, సర్పంచ్ల బొట్ల జయ, సంకుర్తి తిరుపతి, గడ్డం నడిపి మల్లేశం, చీకట్ల లత, వకుళాభరణం మోర్య, బిజెపి నాయకులు బోట్ల ప్రసాద్ , వెంకటస్వామి,గౌతమ్, పరమేష్, మహిపాల్, రాజశేఖర్, సాయికుమార్, టైటస్, వినోద్, శంకర్ పాల్గొన్నారు,

చొప్పదండి ప్రాథమి క ఆరోగ్య కేంద్రం లో మహిళా డాక్టర్ ను నియమించండి

- సిపిఎం జిల్లా సభ్యులు శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా డాక్టర్ లేక ప్రసూతి వైద్య సేవలు అందించడం లేదని, వెంటనే మహిళా డాక్టర్ ను నియమించాలని సిపిఎం జిల్లా సభ్యులు శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు బుధవారంసిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు చొప్పదండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్ సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని వసతులను అందిస్తున్న సేవలను పరిశీలించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సేవలందిస్తున్నదని, ఆరోగ్య కేంద్రంలో ఇతర సిబ్బంది ఉన్నప్పటికీ మహిళ డాక్టర్ లేకపోవడం వలన ప్రసూతి గర్భిణీ స్త్రీలకు చికిత్స అందించలేకపోతున్నారని, రాత్రి పూట సేవలను పరిమితంగా అందిస్తున్నారన్నారు.మండల ఆరోగ్య కేంద్రం పరిధిలోని వంద పడకల హాస్పిటల్ నిర్మాణం జరిగిందని, కానీ దానిని ఇప్పటివరకు ఓపెనింగ్ చేయలేదని, ప్రైవేట్ వైద్యం చాలా ఖరీదుతో కూడుకున్నందున ప్రభుత్వము చొరవ చూపి వెంటనే ప్రజలకు వంద పడకల హాస్పిటల్ అందుబాటులోకి తేవాలని,తగిన స్టాఫ్నర్స్ లను నియమించాలని తద్వారా మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలకు ఆర్థిక భారం తప్పించాలని సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ చొప్పదండి మండలనాయకులు గంగిపల్లి కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో సైనిక్ స్కూల్ విద్యార్థికి రజత పతకం

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ విద్యార్థి క్యాడెట్ రౌతు అభిషేక్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో రజత పతకం సాధించాడు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని సైనిక్ స్కూల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంసత్సరం చదువుతున్న అభిషేక్ హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన 5వ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో లాంగ్ జంప్లో రజత పతకం గెలుచుకున్నాడు.పంజాబ్లోని లూధియానాలో జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్కు అభిషేక్ అర్హత సాధించడం ప అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించాలని డైరెక్టర్ కర్నల్ రాజా దత్త కోరారు. విజయం సాధించిన అభిషేక్ ను, వ్యాయామ ఉపాధ్యాయులు విక్రమ్, సుమన్ లను పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజా దత్త, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, ఎస్ వి పి ప్రమోద్ రాజు, జె వి పి లు అభినందించారు.

చొప్పదండి వార్త

చేయూత పింఛన్ల కై దరఖాస్తు చేసుకోండి

- చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా చేయూత పింఛన్లకై లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, కమిషనర్ కీర్తి నాగరాజులు కోరారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణకై అధికారులతో సమావేశం జరిగింది. వితంతు, ఒంటరి మహిళ, చేనేత కార్మికులు, డయాలసిస్ రోగులు, గీత కార్మికులు, ఫైలేరియా బాధితులు, దివ్యాంగులు చేయూత పెన్షన్లకు ఆయా వార్డుల పరిధిలోని వార్డు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన వారు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తులను సంబంధిత వార్డు అధికారులకు అంద జేయాలని కోరారు.

బి ఆర్ ఎస్ నేతల అరెస్ట్ అక్రమం

చొప్పదండి,ప్రభాతవార్త:



మాజీ మంత్రి గంగుల కమలాకర్ పై బిజెపి నేత బండారి వేణు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వేణు ఇంటిని ముట్టడించేందుకు బయలుదేరిన చొప్పదండి బి ఆర్ ఎస్ నేతలను చొప్పదండి పోలీసులు అరెస్టు చేయడం ఆమానుషమని చొప్పదండి 7 వ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం తీవ్ర పదజాలాలతో గంగుల కమలాకర్ దూషించిన నేను లాంటి గుండాలను పక్కన పెట్టుకొని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉసి కొలుపుతుండడం అమానుషం అన్నారు. ఇలాగే వ్యవహరిస్తే తాము కూడా తగ్గేదే లేదని తగిన పరిణామాలు చూడాల్సి వస్తుందని రంగారెడ్డి హెచ్చరించారు. అరెస్టు చేసిన వారిలో సీనియర్ నాయకులు లోక రాజేశ్వర్ రెడ్డి, మండల బి ఆర్ ఎస్ యువజన విభాగం అధ్యక్షులు ఆరం యువరాజు యాదవ్, బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు శ్రీకాంత్, మంద నరసయ్య, నరేష్ రావణ్, పోరండ్ల నితీష్, బైర కన్న, అనుమాండ్ల రమేష్, అనిల్, చింటూ తదితరులు ఉన్నారు.

మత్స్యకారుడి వలకు చిక్కిన భారీ చేప



గంగాధర,ప్రభాతవార్త:

గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామంలోని సమీప వరద కాలువలో బుధవారం మత్స్య కారులు చేపల వేట చేస్తుండగా మత్స్యకారుడు సంపత్ వలకు 26 కేజీల అరుదైన భారీ చేప చిక్కింది. మత్స్యకారులు ఇటు వంటి అధిక బరువున్న చేప వలకు చిక్కడం చాలా అరుదు అని, ఇలాంటి భారీ చేప ఇంతవరకు చిక్కలేదని మత్స్యకారులు తెలిపారు.

దేశం ముందు - మనం తరువాత : బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్

- నూకలమర్రిలో హోరెత్తిన హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపులో భాగంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం బుధవారం వేములవాడ రూరల్ మండల పరిధిలోని నూకలమర్రి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగింది. బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు, స్థానిక యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని,భారత్ మాతాకీ జై, జైహింద్ అంటూ చేసిన నినాదాలతో నూకలమర్రి పురవీధులు దేశభక్తి శబ్దాలతో హోరెత్తాయి. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగువల్లి పరమేష్ మాట్లాడుతూ..దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల స్మరణార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమైక్యతను, సార్వభౌమత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. నేటి యువతరం స్వాతంత్ర్య సమరయోధుల ఆదర్శాలను నింపుకుని, దేశం ముందు - మనం తరువాత అనే నినాదంతో నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ దేశభక్తి ప్రదర్శనలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం, అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ప్రధాన కార్యదర్శులు వనపర్తి పరశురాములు, తోట శేఖర్, ఉపాధ్యక్షుడు గుంటి వంశీకృష్ణ, కార్యదర్శి రాజేందర్, బూత్ అధ్యక్షుడు లింగంపల్లి కిషోర్ పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ నాయకులు చిట్టితల్లి రవికిషోర్, గుడిసె రమేష్, జంగం వంశీ, సమోజు గౌతమ్, ఆవునూరి తిరుపతి, నేదూరి లక్ష్మణ్, మారాజు దిలీప్, జంగం సాయి, శ్రీరామోజు శివ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కోనరావుపేట లో కన్నులపండువగా హర్ ఘర్ తిరంగా

ప్రభాత వార్త కోనరావుపేట



దేశ సమైక్యతకు త్రివర్ణ పథకమే ప్రతీక అని మండల బిజెపి అధ్యక్షుడు మిరియాల్ కార్ బాలాజీ అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కొనరావుపేట మండల కేంద్రంలో బుధవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, విద్యార్థులు యువకులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. చేతిలో జాతీయ జెండాలను పట్టుకుని,భారత్ మాతాకీ జై జైహింద్ అంటూ చేసిన నినాదాలతో మండల కేంద్రంలోని గాంధీనగర్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా దేశ సమైక్యత, సార్వభౌమత్వం, దేశభక్తి భావాలు ప్రజల్లో మరింత బలపడతాయని తెలిపారు. నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల ఆదర్శాలను తెలుసుకుని, "దేశం ముందు-మనం తరువాత" అనే స్ఫూర్తితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అనపూర్ణ అజ్మీర తండ సర్పంచ్ అజ్మీర జయరాం, బిజెపి మండల నాయకులుఎక్కాల దేవి జెలేందర్ చింతల పరుశరాం, చీకటి మధుబీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సోషల్ మీడియా మండల కన్వీనర్ లంబ వేణు జింక వెంకట్ , మొతుకు మోహన్, తీగల రవీందర్ గౌడ్,చల్ల జితేందర్ రెడ్డి, వెంకటేష్, గొట్టే మహేశ్వరి,పొన్నం లక్ష్మి, చౌటపల్లి సరళ,డాక్టర్ మల్లేశం,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.. తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి లో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

చందుర్తి ,ప్రభాతవార్త:



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను చేతబూని దేశభక్తిని చాటుతూ బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జైహింద్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మొకిలే విజేందర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా దేశ సమైక్యత సార్వభౌమత్వం దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.నేటి యువత దేశ చరిత్ర స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలుసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవిస్తూ దేశం ముందు - మనం తరువాత అనే భావనతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ రాకేష్ మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, సీనియర్ నాయకులు చిలుమల హనుమయ్య చారి, చింతకుంట గంగాధర్. మట్క మల్లేశం, మోత్కుపల్లి రాజశేఖర్.చింతకుంట సాగర్, పాటి సుధాకర్,ఎగులపుగణేష్, మేడిశెట్టి శ్రీహరి తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, బోరగయ తిరుపతి, తోట శంకర్, పెరుక రంజిత్ జలగం శ్రీనివాసరావు, సురేష్, మల్లేశం, సింగం రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్టాండ్ లో మూత్రశాలలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల వాసులు

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండల కేంద్రం లో కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు మూత్రశాలలు లేకపోవడంతో మండల కేంద్రానికి నిత్యం వచ్చే వివిధ చుట్టు పక్కల గ్రామాల వందలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. బోయిన్‌పల్లి మండల కేంద్రంలో గతంలో ఏర్పాటు చేస్తామని అప్పటి అధికారులు ప్రజా ప్రతినిధులు తెలియజేసినప్పటికీ అది మాటలకే పరిమితమైందని ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రజలకు అసౌకర్యంగా మారిన మరుగుదొడ్లు ,మూత్రశాలలు నిర్మించాలని కోరుతున్నారు.

వేములవాడ వార్త

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేత

స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ గౌడసంఘం మండల అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



బోయిన్‌పల్లి మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో గౌడ సంఘం భవనం మిగులు నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిందిగా చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ను స్తంభంపల్లి గ్రామసర్పంచ్ గౌడ సంఘం మండల అధ్యక్షులు బొంగాని అశోక్‌గౌడ్ చొప్పదండి నియోజకవర్గం ప్రజా కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మిగులు భవనం నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అక్కెన పల్లి ఉపేందర్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగడ్డలో వ్యవసాయ విద్యార్థుల అధ్యయనం

చందుర్తి ,ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి అధ్యయన కార్యక్రమాన్ని నిర్వహించారు.రైతులతో కలిసి గ్రామంలోని ప్రధాన వ్యవసాయ సమస్యలు, అందుబాటులో ఉన్న వనరులు, రైతుల అవసరాలను గుర్తిస్తూ అధ్యయనం చేశారు. గ్రామ పటం, వనరుల పటం, సమస్యల ప్రాధాన్యత పట్టిక వంటి పద్ధతుల ద్వారా గ్రామ పరిస్థితులను తెలుసుకున్నారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు లోకేష్, అభిరామ్, జ్ఞానేశ్వర్, హర్షిత్ రావు రైతులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించి వ్యవసాయ సమస్యలను గుర్తించే విధానాలను వివరించారు. రైతుల భాగస్వామ్యంతో సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాలను అన్వేషించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఆర్. సాయి కుమార్, వ్యవసాయ అధికారి దుర్గరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శారద, పంచాయతీ కార్యదర్శి కవిత రైతులు పాల్గొన్నారు.

బురద మయంగా మారిన బూరుగు పల్లి గ్రామ ఎల్లమ్మ గుడి రహదారి

రహదారి నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేయాలి



బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త: బోయిన్‌పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామ ఎల్లమ్మ దేవాలయని వెళ్ళు రహదారి చిన్న పాటి వర్షానికి చిత్తడి లా మారి బురద మయంగా మారింది వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు వాపోయారు. ఈ రహదారి కి ప్రతి బురద మయం లా మారినప్పుడు మాత్రమే తాత్కాలిక మోరం పోస్తూ ఉన్నారు అని దీర్ఘకాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు సామాజిక మాధ్యమాలలో ఆవేదన వ్యక్తం చేశారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం వ్యాధులపై అవగాహన అవసరం

పి హెచ్ సి ఇన్చార్జ్ వైద్యాధికారి డాక్టర్ ఇలుటం ప్రదీప్ కుమార్

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రత్యేక అవగాహన సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త:



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం వ్యాధులపై అవగాహన అవసరం అని ముత్తారం పి హెచ్ సి ఇన్చార్జ్ వైద్యాధికారి డాక్టర్ ఇలుటం ప్రదీప్ కుమార్ తెలిపారు. బుధవారం ముత్తారం గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో విద్యార్థులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పి హెచ్ సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జ్ వైద్యాధికారి డాక్టర్ ఇలుటం ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ వైద్యాధికారి డాక్టర్ ఇలుటం ప్రదీప్ కుమార్, టీబీ అలర్ట్ ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ పెద్దపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఇంప్లిమెంటేషన్ లీడ్ శ్రీనివాస్, ముత్తారం గ్రామపంచాయతీ సర్పంచ్ సుధటి రవీందర్ రావు పాల్గొని విద్యార్థులకు, సిబ్బందికి ఎస్ టి ఐ, హెచ్ ఐ వి ఏ ఆర్ టి, వైరల్ లోడ్, టీబీ వ్యాధుల గురించి క్షుణ్ణంగా వివరించారు. హెచ్ ఐ వి, ఎస్ టి ఐ, టీబీ లక్షణాలు, వ్యాధులు ఎలా సోకుతాయి, వాటిని త్వరగా గుర్తించడం ఎలా అనే విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే హెచ్ ఐ వి ఏ ఆర్ టి, టీబీ వ్యాధి చికిత్స, ఏ ఆర్ టి పెన్షన్, డిబిటి, పోషకాహార కిట్లు, ఉచితంగా నిర్వహించే హెచ్ ఐ వి రక్త పరీక్షలు, టీబీ పరీక్షల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీ విజేత దేవనూరి కొమురయ్య, వార్డ్ మెంబర్ మల్యాల స్వామి, పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేసీమని, ఏ ఎన్ ఎం ప్రవంతి, ఆశా కార్యకర్తలు స్వప్న, సంధ్య, రాజేశ్వరి, సుజాత, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాల తరగతులు నిర్వహించాలి

విద్యార్థుల ఇబ్బందుల తొలగించడానికి చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త:



మంథని డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎదుర్కొంటున్న రాకపోకల నీపద్యంలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తాత్కాలిక చర్యలలో భాగంగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాల తరగతులను నిర్వహించుకునే విధంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఆయన మంథని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలను సందర్శించారుఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో ఖాళీగా ఉన్న మొదటి అంతస్తును వినియోగంలోకి తీసుకొని, మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలిక ప్రాతిపదికన అక్కడ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మల్లేపల్లి డిగ్రీ కళాశాలకు దూరం ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు కళాశాలకు హాజరు కావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ముఖ్యంగా మహిళా విద్యార్థులు రాకపోకల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిన విషయాన్ని కలెక్టర్ తెలి పారు. విద్యార్థులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలికంగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఖాళీగా ఉన్న మొదటి అంతస్తులో నిర్వహించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యా ర్థులకు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తరగతుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను సమన్వయంతో కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావు

ముత్తారం, ప్రభాతవార్త:

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి అని మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావు డిమాండ్ చేశారు. ముత్తారం మండలం శాత్రాజ్‌పల్లి గ్రామంలోని సర్వే నంబర్ 181లో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యవహారంపై బుధవారం ఆయన మాట్లాడారు. మొత్తం 708.26 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ సర్వే నంబర్‌లో 21.26 ఎకరాల ప్రభుత్వ భూమిని కాసగోని రవి ఆక్రమించినట్లు మండల గిర్దావర్, సర్వేయర్ క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించి తహసీల్దార్ నివేదిక ఇచ్చారని తెలిపారు. హెచ్చరిక బోర్డులు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా పౌల్ట్రీ ఫారం, మామిడి తోట, వరి సాగు చేస్తున్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంతో వేసిన రోడ్డును కూడా దున్ని ఆక్రమించుకున్నారని చెప్పారు. అధికారుల నిరక్ష్యం వల్ల ఆక్రమణలు పెరుగుతున్నాయని, దీనిపై హైకోర్టులో డబ్ల్యూపీ నం. 38273/2026, సీఆరఎన్ నంబర్ హెచ్ బీ హెచ్ సీ 010530542026 కేసు దాఖలు చేసినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పందించి ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకుని, ఆక్రమణదారులపై, నిరక్ష్యం వహించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇంటింటా మొక్కలు పెంచాలి

సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు

రామగిరి ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ఇంటింటా మొక్కలు పెంచి కాలుష్యాన్ని నివారించాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు కోరారు. రత్నపూర్ గ్రామంలో బుధ వారం మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారం భించారు. ప్రతి ఇంటికి ఉసిరి, మందార, గన్నేరు, తంగేడు, కదంబం తదితర 6 మొక్కల చొప్పున పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఇంటి ఆవరణలో ఈ మొక్కలు పెంచాలని కోరారు. దీనికి తోడు ఇంటి ఆవరణలో కూరగాయల మొక్కలు పెంచి కూరగాయలు పండిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, కార్యదర్శి గంగుల సంతోష్, వార్డు సభ్యులు కలవేన రవి, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొ న్నారు.



జాతీయ స్థాయి హ్యాకథాన్ పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి ప్రభాతవార్త:



మంథని జేఎన్టీయూఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో 36 గంటల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి హ్యాకథాన్ పోస్టర్‌ను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల ఆవరణలో ఆఫ్‌లైన్ విధానంలో హ్యాకథాన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏఐ అండ్ డేటా సైన్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, డిజిస్టర్ మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్, ఎనర్జీ, స్మార్ట్ సిటీలు, వ్యవసాయం, పర్యావరణం, మైనింగ్ అండ్ సేఫ్టీ తదితర అంశాలపై విద్యార్థులు ప్రాజెక్టులను సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.హ్యాకథాన్‌లో పాల్గొనే విద్యార్థులు రూ.100 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఒక్కో టీంలో కనీసం ఇద్దరు, గరిష్ఠంగా ఐదుగురు సభ్యులకు అవకాశం ఉంటుందని వివరించారు. అత్యుత్తమంగా నిలిచే మూడు ప్రాజెక్టులకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం ఉదయ్ కుమార్, కన్వీనర్ డాక్టర్ ఏ తిరుపతి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్, కే, శ్రీనివాస్ ఎన్, వంశీకృష్ణ వి,నవ్య స్టూడెంట్ కోఆర్డినేటర్స్ ఎన్, సాయి శ్రీజ, ఏం, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత ఆశయాల లక్ష్యాలపై నాటక ప్రదర్శన



రామగిరి ప్రభాతవార్త సింగరేణి సంస్థ ఆర్జీత్రీ, ఎ.పి.ఎ ఏరియా ఆధ్వ ర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ వారిచే సెంటినరీ కాలనీ, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు గురువారం సాయంత్రం 6 గంటల నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జీవిత ఆశయాల లక్ష్యాలపై సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన నిర్వహిం చబడునని, కావున అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయ కులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, కాలనీ వా సులు, పరిసర ప్రాం తాల ప్రజలు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో హాజ రై ఈ నాటక ప్రద ర్శన వీక్షించగలరని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం కోరారు.

మంథని వార్త



సన్న రకం వరి రైతులు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి

ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె. అనూష

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రభుత్వం బోనస్ ప్రకటించిన 7 రకాల సన్న రకం వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె. అనుష ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన విత్తన దుకాణాలను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం పట్టా పాస్ బుక్, ఆధార్, విత్తన కొనుగోలు చేసిన పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. అదేవిధంగా ప్లాంట్ లేదా ఇతర రైతుల వద్ద నుంచి విత్తనాలు తీసుకొని సాగు చేసిన రైతులు తమ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ పొందేందుకు అర్హత కలిగిన రైతులందరూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి

ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసిన ప్రిన్సిపాల్

ముత్తారం, ప్రభాతవార్త: విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి



అని ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ సూచించారు. బుధవారం ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు నోట్‌బుక్స్‌ను సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠ్యాంశాలను చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కళాశాల తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ పి. సంపత్, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ రకాల చేయూత సామాజిక భద్రత పింఛన్ల కోసం దరఖాస్తులను ఆగస్టు 30లోపు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు.చేయూత పింఛన్ పొందేందుకు అర్హత ఉన్న వారు 2026 ఆగస్టు 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అలాగే అర్హులైన వారు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుదారులు తమకు సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోగలరు. అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.మంథని మున్సిపాలిటీ పరిధిలో చేయూత పింఛన్‌కు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్ పొందని వారు ఆగస్టు 30లోపు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం జరిగేలా కృషి చేస్తా

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

బుగ్గారం ప్రభాతవార్త:



ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ అమలు చేయాలని, ఈ అంశాన్ని రానున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని సంఘం ప్రతినిధులు మంత్రిని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫీల్డ్ స్థాయిలో కీలకంగా పనిచేస్తున్న తమకు పే స్కేల్‌తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. వారి సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అన్ని విధాలా న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు...అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై తన లెటర్ ప్యాడ్‌పై ముఖ్యమంత్రి కి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి, పంచాయతీరాజ్ కమిషనర్ కు ప్రత్యేకంగా లేఖలు రాస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు గడ్డం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం రాజా గౌడ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్లు గౌడికర్ శ్రీనివాస్, గోనెపల్లి మహేష్, సాతర్ల బాలరాజ్, మార్కాపురం అశోక్, మామిడి అనిత, మల్లేశం రవి, సుజాత, శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రకాష్, భీమన్నతో పాటు అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి.

-మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లకు హామీ ఇచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ప్రతినిధులు బుధవారం ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ అమలు చేయాలని, ఈ అంశాన్ని రానున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని సంఘం ప్రతినిధులు కోరారు. వారి వినతిపై మంత్రి



సానుకూలంగా స్పందిస్తూ,సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతిపత్రం అందించిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా సంఘం బాధ్యులు గడ్డం రమేష్,పొన్నం రాజా గౌడ్,గౌడికర్ శ్రీనివాస్, గోనెపల్లి మహేష్, సాతర్ల బాలరాజ్, మార్కాపురం అశోక్, మామిడి అనిత తదితరులు ఉన్నారు.

అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ఆగస్టు 12 (ప్రభాతవార్త):



అనారోగ్యంతో బాధపడుతూ పక్షవాతానికి గురై చికిత్స పొందుతున్న బాధిత కుటుంబానికి సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.మండలంలోని శంకర్రావుపేట గ్రామానికి చెందిన గోలి గంగారాం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా, వారం రోజుల క్రితం పక్షవాతం రావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్ రెడ్డి స్పందించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ క్లిష్ట సమయంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్తులు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోలి గంగారెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, వార్డు సభ్యుడు గోలి పద్మ గంగారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, గోలి రమేష్, సరసాని హనుమంతరెడ్డి, గడ్డం మోహన్‌రెడ్డి, గాజుల రెడ్డి, గాజుల తిరుపతి, రోడ్డ సత్తన్న, గోలి గంగన్న, అనుమల్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

ముత్తారం ఆర్ ఐ నరేన్‌సాయి

ఖమ్మంపల్లిలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగింపు

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ శివారు సర్వే నంబర్ 617లోని సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించేందుకు యత్నించిన ఘటనను రెవెన్యూ, పోలీసు అధికారులు అడ్డుకున్నారు. ఆక్రమణ జరుగుతున్నట్లు గుర్తించిన మండల ఆర్ ఐ నరేన్‌సాయి, గ్రామ జీపీవో సదయ్యలు పోలీస్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపగా, 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, వరి సాగు చేసినట్లు గుర్తించారు. దీంతో ఆ సాగు భూమిని ట్రాక్టర్ సహాయంతో చదును చేసి, ఆ ప్రభుత్వ భూమిగా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ ఐ నరేన్ సాయి మాట్లాడుతూ, ముత్తారం మండల పరిధిలో ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నించే వారిపై ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అక్రమణలకు పాల్పడే వారి పట్ల చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వారికి వర్తించే ప్రభుత్వ సంక్షేమ పథకాలను తక్షణమే నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, కానిస్టేబుల్ రాజేందర్ పాల్గొన్నారు.



ఘనంగా గ్రంథపాలకుల దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:వీణ వంక మండల కేంద్రంలో నీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా గ్రంధాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్ .రంగనాథన్ జయంతి పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రంథపాలకుడు రామ్మోహన్ తెలిపాడు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఇంచార్జి ప్రిన్సిపాల్ సి.హెచ్ భాస్కర్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి,గ్రంథపాలకుడు రామ్మోహన్ తో పాటు అధ్యాపక బృందం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గ్రంథాలయాల ద్వారా పఠనాసక్తి నీ పెంపొందించడం ,గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడం ప్రతి విద్యా సంస్థ బాధ్యతని రామ్మోహన్ వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ కత్తెరశాల,శోభన్బాబు,సుమలత, శైలజ,కరుణ,రవీందర్ తో తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ...

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో దేశభక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీ పట్టణంలోని పలు ముఖ్య వీధుల గుండా జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తించారు. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... దేశభక్తి భావనను పెంపొందించడానికి, ప్రజల్లో జాతీయ ఐక్యతను చాటడానికే ప్రతి ఏటా మోడీ ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా అభియాన్ పేరిట కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, రాష్ట్ర బిజేవైఎం ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ పంజాల మనోజ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర

పెగడపల్లి, ప్రభాతవార్త:



దేశభక్తి, జాతీయ ఐక్యతను పెంపొందించడమే హర్‌ఘర్ తిరంగా యాత్ర లక్ష్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. మండల అధ్యక్షుడు పల్లె మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెగడపల్లిలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యమ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శులు తోడేటి గట్టయ్య, కోట మల్లేశం, కొత్తూరి బాబు, బీజేవైఎం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్, ఓబీసీ మండల అధ్యక్షుడు కూన కుమార్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు అజ్మీర ఇంద్రానాయక్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు తడగొండ శ్రీనివాస్, చింతకింది కిషోర్, తడగొండ అంజన్న, నేదరి సాయికృష్ణ, కన్నం పవన్‌కుమార్, పూసాల సునీల్, పెద్ది భీరయ్య, గణవేని శేఖర్, పోతుగంటి రాజేశం, బూరుగు నిఖిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు

గొల్లపల్లి, ఆగస్టు 12 (ప్రభాతవార్త):



అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కాలభైరవ సహిత అష్టభుజ దుర్గాదేవి ఆలయంతో పాటు మండలంలోని కోస్నపల్లిలో స్వయంభూగా వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం కూష్మాండ దీపాలు వెలిగించి, హోమ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ అర్చకులు స్వామివారికి, అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణతో పాటు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆర్టీసీ డ్రైవర్ కు రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి ఎస్సై బి జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం 2017 సంవత్సరంలో చిన్న ముల్కనూరు ప్రాంతంలో ఆర్ టీసి డ్రైవర్ అజాగ్రత్త వలన జరిగిన రోడ్డు యాక్సిడెంట్ కేసులో కోల సిరి చందన అనే అమ్మాయి చనిపోయిన విషయం విదితమే. అయితే ఇట్టి కేసులో సిరి చందన తల్లి కోల నిర్మల అప్పుడు ఇచ్చిన పిటిషన్ ఆధారంగా అప్పటి ఎస్సై తనుగుసత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్ట్ కి పంపించడం జరిగింది. కోర్టులో కేసు ట్రయల్ లో భాగంగా బుధవారం న్యాయస్థానం నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో బాటు 2000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. నిరక్ష్యంగా, ఆజాగ్రత్త గా బస్సు నడిపి ఒకరి మరణానికి కారణం అయిన సదరు ఆర్టీసీ డ్రైవర్ కు శిక్ష పడడటం లో కృషి చేసిన ఎస్సై సత్యనారాయణ, కోర్ట్ కానిస్టేబుల్ గణేష్ ను చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.

గడువులోగా సీఎంఆర్ రైస్ సరఫరా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి కలెక్టరేట్‌లో రైస్ మిల్లర్లు, అధికారులతో సమీక్షా సమావేశం

నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టీకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్ సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సమీక్షత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, రబీ 202425 సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సకాలంలో అందించాలని, సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని రైస్ మిల్లులలో ఎఫ్‌సీఐ నిబంధనల ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా త్వరితగతిన సీఎంఆర్ ను గడువు లోగా పూర్తి చేయుటకు ఎఫ్‌సీఐ అధికారులకు సూచించారు. రైస్ మిల్లర్లకు సంబంధించి రోజువారీగా రిజిస్టర్ నమోదు చేయాలని, గన్ని సంచుల కోతలు, నెంబర్స్ నమోదు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ప్రచార జాతరలో భాగంగా భారీ ర్యాలీ

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:





కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో సిపిఐ ప్రచార జాతరలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ చౌక్ వరకు సిపిఐ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. బుధవారం ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ లు హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మార్పు రావాలని బదల్ జరురి హై అని, ఈనెల 6న ప్రారంభమైన జాతర 14 వరకు కొనసాగుతుందన్నారు. కేంద్రంలో ఏన్నడు లేని దుస్థితి ఇవాళ ఉందని, భారతదేశ ప్రజలు ఆర్థికంగా చావలేక బతకలేక అర్ధ బానిసలాగా ఉంటున్నారన్నారు. దేశ సంపద కొంతమంది సంపన్నుల చేతుల్లో ఉండడమే దీనికి కారణమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులను రోడ్డున ఎక్కించి వారిని లాఠీలతో, తూటాలతో నాన చిత్రహింసలు చేశారన్నారు. వారి వల్ల మార్పు రావాలి మార్పు మొదలైందనే సంకేతం విద్యార్థులకు వ్యతిరేకంగా శ్రీరాముని మందిరంలో దొంగతనం. ఆస్తులన్నీ కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం, అనేక సమస్యలకు కారణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న భ్రమలు తొలగిపోతున్నాయన్నారు. హిందూ మతం దేవుడు రాముడు రక్షించుడు.. రాముడు అన్యాయం చేసిన వాళ్లను శిక్షిస్తాడు.. ఇవాళ రాముడికే వీళ్ళు అన్యాయం చేశారు... రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమేం చెప్పిందో అవన్నీ అమలు చేయాలని కోరారు. భారతదేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కూటమిలో మేమున్నాం మీరు మంచి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. కేంద్ర వ్యవహరించిన తీరులా కాకుండా మంచి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నిట్లో నీతిగా, నిజాయితీగా ఉన్నందుకు, కార్మికుల వారు ఏం అన్యాయం చేశారు.. వారిని సరిదిద్దే ప్రయత్నం చేయాలి.. రైతులకు ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయాలి.. మీరు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసింది ఏం చేయాలి.. ఇంక ఎలా చేయాలనేది ఒక్కసారి రివ్యూ చేసుకోండి అని వారు హితవు పలికారు. మిత్ర పక్షం లాంటి కమ్యూనిస్టు పార్టీల సలహాలను తీసుకోండి ఆ విధంగా మీరు మంచి చేస్తే మీకు సపోర్ట్ చేస్తాం.. చెడు చేస్తే కచ్చితంగా దాని ప్రశ్నిస్తామని హెచ్చరించారు. ఈ జాతాలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, కరీంనగర్, హన్మకొండ జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, కర్రె భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, పొనగంటి కేదారి, మండల కార్యదర్శి గజ్జి అయిలయ్య, జాతా కోఆర్డినేటర్ లు గూడెం లక్ష్మీ, కసిరెడ్డి నరేందర్ రెడ్డి, బోయిని అశోక్, నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బత్తుల బాబు, పిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచన్న యాదవ్, బీర్ల పద్మ, కొట్టె అంజలి, బండ రాజిరెడ్డి, పైడిపల్లి రాజు, వీణవంక, ఇల్లందకుంట మండల కార్యదర్శులు ఇజ్జగిరి రాంగోపాల్, మాదారపు రత్నాకర్, ధర్మల రామ్మూర్తి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామరపు వెంకటేష్, పోలోజు రంజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబొజుల సంతోష్ చారి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

-మంత్రి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత గాడువులో పనులు పూర్తి చేయాలనిరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీక్షత జిల్లా కలెక్టరేట్ లో ధర్మపురి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు.మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పురోగతి ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, ప్రతి పనికి స్పష్టమైన షెడ్యూల్ రూపొందించుకుని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పనులను అనవసరంగా జాప్యం చేయవద్దని, కాంట్రాక్టర్లు సహకరించకపోతే వెంటనే చర్యలు తీసుకుని అవసరమైతే బ్లాక్‌లిస్ట్ చేయాలని స్పష్టం చేశారు.మంజూరైన అన్ని పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని, రానున్న రోజుల్లో అభివృద్ధి పనుల్లో స్పష్టమైన మార్పు ప్రజలకు కనిపించాలని అన్నారు. సబ్ ప్లాన్ నిధులతో చేపట్టే రూ.5 లక్షల వరకు ఉన్న పనులను ఆలస్యం చేయకుండా స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో వెంటనే ప్రారంభించాలని సూచించారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ధర్మపురి పట్టణంలో చేపట్టాల్సిన పనులకు ముందుగానే ప్రణాళిక రూపొందించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రోళ్ల వాగు షట్టర్ పనులను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని, అక్కేపల్లి లిఫ్ట్ పనులను జనవరి 2027 నాటికి పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పెండింగ్ బిల్లుల వివరాలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని, పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. ప్రాజెక్టులకు సంబంధించిన నిర్వహణ పనులను సీజన్ ప్రారంభానికి ముందే ప్రణాళికాబద్ధంగా చేపట్టి పూర్తి చేయాలని సూచించారు.యశ్వంతరావు పేట, రంగధాంపల్లి చెరువుల పనులకు సంబంధించిన అంచనాలను త్వరగా ఆమోదించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, కన్నంపల్లి లింక్ కాలువకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ చెల్లింపులను త్వరలో పరిష్కరించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ధర్మపురిలో రూ.3.14 కోట్లతో అభివృద్ధి చేస్తున్న కోరండపల్లి చెరువు పనులు ప్రస్తుతం 35 శాతం పూర్తయ్యాయని, బండ్ ఏర్పాటు, స్టోన్ పిచింగ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పునరుద్ధరణ పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి వచ్చే జూన్ 2027 నాటికి చెరువును నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

మైనారిటీ మహిళల స్వావలంబనకు ప్రభుత్వం అండ

-రాష్ట్రమంత్రి మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త



మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద ధర్మపురి పట్టణ, మండల పరిధిలో ఎంపికైన 39 మంది మహిళలకు రూ.19.50 లక్షల విలువైన 100 శాతం సబ్సిడీ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ఇట్టి కార్యక్రమంలో ఒక్కో లబ్ధిదారుకు రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు. వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, నిరుపేదలు, ఒంటరి మహిళలకు ఈ పథకం ద్వారా ఆర్థిక చేయూత అందుతుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగించుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం 'రన్ ఫర్ హెల్త్'

-కరీంనగర్ హాఫ్ మారథాన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామాలను జీవితంలో భాగంగా చేసుకొని యువత ఆరోగ్యకరమైన జీవన విధానం వైపు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం, డ్రగ్స్ రహిత యువతే లక్ష్యంగా సెప్టెంబర్ 27న నిర్వహించనున్న నాలుగో కరీంనగర్ హాఫ్ మారథాన్ పోస్టర్‌ను పెద్దపల్లి ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడలు, వాకింగ్, జాగింగ్, రన్నింగ్ వంటి శారీరక వ్యాయామాలను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు చురుకైన జీవనశైలిని కొనసాగించవచ్చని తెలిపారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న హాఫ్ మారథాన్‌లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ నడక, పరుగు, వ్యాయామం వంటి వాటిని జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, కేఆర్‌సీఏ అధ్యక్షులు పసుల మహేష్, మహిపాల్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక కిడ్నాప్ యత్నం భగ్నం

ముగ్గురికి పోలీసుల నోటీసులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:హుజురాబాద్ పట్టణంలో ఈనెల 10వ తేదీ రాత్రి ఓ మైనర్ బాలికను కారులో కిడ్నాప్ చేసేందుకు యత్నించిన నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ముగ్గురు యువకులను బుధవారం అదుపులోకి తీసుకుని నోటీసులు జారీ చేసినట్లు సిఐ కరుణాకర్ తెలిపారు. బులం అజయ్ కుమార్, గనకోని వెంకటేశ్, బక్క ఆంజనేయులు అనే యువకులు కిడ్నాప్‌నకు యత్నించగా.. అప్రమత్తమైన బాలిక తల్లి ధైర్యంగా అడ్డుకోవడంతో ఇద్దరు పరారయ్యారని, ఒకరు అక్కడే ఉండిపోయాడని ఆయన వెల్లడించారు. బాధిత తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ముగ్గురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకోవడంతో పాటు తదుపరి విచారణ నిమిత్తం వారికి నోటీసులు జారీ చేశారు.

ఐదు నెలలుగా కౌన్సిల్ సమావేశం ఏదీ?

ప్రజా సమస్యలు చర్చించకుండా పాలన ఎలా?

మున్సిపల్ నిబంధనల ఉల్లంఘనపై ఉన్నతాధికారికి ఫిర్యాదు

ప్రజల గొంతు నొక్కే ప్రయత్నమంటూ బీఆర్ఎస్ నేత మండిపాటు

వెంటనే కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగరపాలక సంస్థలో ఐదు నెలలుగా కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంపై బీఆర్ఎస్ నాయకురాలు, 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై బుధవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.పురపాలక చట్టం ప్రకారం క్రమం తప్పకుండా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చించాల్సి ఉన్నప్పటికీ, రామగుండం కార్పొరేషన్‌లో నెలల తరబడి సమావేశం జరగకపోవడం పట్ల ఆమె ప్రశ్నించారు. ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్లు తమ డివిజన్ల సమస్యలను కౌన్సిల్‌లో ప్రస్తావించాల్సి ఉండగా, సమావేశాలే నిర్వహించకపోతే సమస్యలు ఎక్కడ చర్చించాలని నిలదీశారు.

అధికార పార్టీకి భయమెందుకు?

ప్రజా సమస్యలపై కార్పొరేటర్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి వస్తుందనే భయంతోనే కౌన్సిల్ సమావేశాలను నిర్వహించడం లేదా వాయిదా వేయడం జరుగుతోందా? అని బొడ్డు రజిత రవీందర్ ప్రశ్నించారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి, అధికారులకు పట్టింపు లేకుండా పోయిందని విమర్శించారు.

ప్రజల వేదికను నిర్వీర్యం చేస్తారా?

కౌన్సిల్ పాలకుల సొంత వేదిక కాదని, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు తమ సమస్యలను ప్రస్తావించే ప్రజాస్వామ్య వేదిక అని పేర్కొన్నారు. నిబంధనలను పక్కనపెట్టి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కార్పొరేటర్ల గొంతు కౌన్సిల్‌లో వినిపించకుండా చేయడం ద్వారా ప్రజల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.

వెంటనే సమావేశం నిర్వహించాలి

ఐదు నెలలుగా కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంపై సమగ్రంగా విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు వెంటనే కౌన్సిల్ సమావేశం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని ముఖ్య కార్యదర్శిని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజల గొంతు నొక్కే ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

విద్యార్థుల హక్కుల పరిరక్షణే ఏఐఎస్ఎఫ్ ధ్యేయం

పెద్దపల్లిలో వైభవంగా ఏఐఎస్ఎఫ్ 91వ వ్యవస్థాపక దినోత్సవం

జిల్లావ్యాప్తంగా 14 మండలాల్లో జెండా ఆవిష్కరణలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆర్నకొండ సాయి ఆజాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ.. 1936 ఆగస్టు 12న లక్నోలో ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ దేశంలోనే తొలి విద్యార్థి సంఘమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే విద్యార్థుల హక్కులు, ప్రభుత్వ విద్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సంఘం పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు. తెలంగాణలో విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల



చేయాలని కోరారు. అలాగే మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలు కేటాయించాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. "విద్యార్థులకు అండగా ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రీతం పేర్కొంటూ, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సమితి ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాగా, ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాల్లో శ్వేతఅరుణ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మనీషా, శ్రావణి, ఉర్మిళ, అశ్విని, స్వాతి, శ్రీయ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుగుదలను చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు

దళిత నాయకుడు తగరం శంకర్ లాల్

మంథని ప్రభాతవార్త:

నాపై వచ్చిన ఆరోపణలు నిరాధారమేనని రాజకీయంగానా ఎదుగుదలను ఓర్వలేక నాపై ఆరోపణలు చేస్తున్నారని దళిత నాయకులు తగరం శంకర్ లాల్ పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై చేసిన ఆరోపణలు నిరాధారణమైనవని దానికి సంబంధించి ప్రజలకు, మీడియా మిత్రులకు నిజాలు తెలియచేయడానికే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తన ఎదుగుదలను ఓర్వలేక అసత్య ఆరోపణలు చేసి తన రాజకీయ భవిష్యత్తు పై దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నాపై అసత్య ఆరోపణలు చేసి నా కుటుంబాన్ని, నన్ను మానసికంగా, రాజకీయంగా దెబ్బతీసే ప్రయత్నం చేశారన్నారు. నా సతీమణి జెడ్పిటిసి గా ఉన్న సమయంలో పార్టీ మారితే తనకు మంచి అవకాశం ఉన్నప్పటికీ వాటన్నింటినీ వదులుకొని దేనికి ఆశపడకుండా నిబద్ధతో ఉన్నానని ఆయన పేర్కొన్నారు. తనపై మోపిన ఆరోపణల విషయంలో తాను న్యాయస్థానం



లోనే తేల్చుకుంటానని, న్యాయ వ్యవస్థ పై తనకు నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తనకు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజా సేవను కొనసాగిస్తానని శంకర్ లాల్ తెలిపారు. ఈ సమావేశంలో ఆయన సతీమణి మాజీ జెడ్పిటిసి తగరం సుమలత, వేమునూరు జక్కయ్య, నౌల్ల సంపత్ మహారాజ్, బొబ్బిలి వెంకన్న, పులి రామన్న, గద్దల శంకర్, ఊట్ల శ్రీనివాస్, బొడ్డు రాజబాబు, చిట్యాల సమ్మయ్య, మంథని సుధాకర్, ఇందారం ఎల్లయ్య, వేముల రాజేశం, వేముల రాజేందర్, మంథని సమ్మయ్య, చిట్యాల సమ్మయ్య ,పులిగంటి మల్లేష్, కేసారపు నరేష్, కాసిపేట మధునయ్య, మంథని లింగయ్య, బాషవేణి మల్లేష్ యాదవ్, ఆకుదారి నరేష్, మంథని రాజ పోచయ్య, మంథని కిష్టయ్య, ఆరేపల్లి మల్లయ్య, మంథని సతీష్, ఇనుగాల కొండయ్య, మంథని శంకర్, బుద్ధార్తి సమ్మయ్య లు పాల్గొన్నారు.

ముప్పన్నెల జెండాతో దేశభక్తి చాటిన విద్యార్థులు

గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జెడ్పీ బాలికల పాఠశాలలో 'హర్ ఘర్ తిరంగా'

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలిదేశ ఐక్యత, సమగ్రతను కాపాడే బాధ్యత యువతదే

కొండపర్తి సంజీవ్‌కుమార్



గోదావరిఖని, ప్రభాత వార్త: దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో ముప్పన్నెల జెండాలు పట్టుకుని జాతీయ భావాన్ని చాటారు.హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ కొండపర్తి సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి ఇంటా ముప్పన్నెల జెండా ఎగరాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. జాతీయ జెండా దేశ సార్వభౌమత్వానికి, ప్రజల ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన సమరయోధుల స్ఫూర్తిని నేటి విద్యార్థులు, యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని సంజీవ్‌కుమార్ అన్నారు. వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయడంతోపాటు దేశం పట్ల బాధ్యతను యువతలో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు దేశ సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులతో వందేమాతరం, జాతీయగీతాన్ని ఆలపింపజేశారు. ముప్పన్నెల జెండా కింద విద్యార్థులంతా ఒకే గొంతుతో జాతీయ గీతాన్ని ఆలపించడంతో ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారుహర్ ఘర్ తిరంగా నియోజకవర్గ కన్వీనర్ పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించడంతోపాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా కమిటీ సభ్యులు కోమల్ల మహేష్, మేరుగు హనుమంత్‌గౌడ్, సోమారపు లావణ్య, కాశీపేట శివాజీ, కందుల సంధ్యారాణి, చిలుక భారతి, జక్కుల నరహరి, సుల్వ లక్ష్మీ నరసయ్య, మాతంగి రేణుక, శ్రావణ్, అపర్ణ, మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య, ఆకాష్‌గౌడ్, జనగామ శివరామకృష్ణ, కొమ్మల స్వామియాదవ్, సిలువ పద్మ, మడికొండ శ్రీనివాస్, సిరిశెట్టి మల్లేష్, సిలివేరి అంజి, అంకార్ భరత్, శివకుమార్, కన్నూరి భాస్కర్, ఆడెపు కార్తీక్, ఆకునూరి తిరుమల, ఎల్తురి సరితారాజయ్య, శంకర్, చెన్నూరి రమేష్, జనగామ సాగర్, కుంభాల రాజు, బూడిద రమేష్, కుమ్మరి మల్లేష్, జక్కన్న బాలు, పంగ రవి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు పెంపు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం దూరవిద్యలో మొదటి సంవత్సరం బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయ్యిందని జమ్మికుంట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రమేష్ తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చుని, సెప్టెంబర్ 9 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం,తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజ్ ఆన్లైన్ ద్వారా చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 73829 29775 సంప్రదించాలని సూచించారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంద్రుపట్ల సునీల్ రెడ్డి

మంథని ప్రభాతవార్త: ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే విధంగా జాతీయ సమగ్రతను కాపాడే విధంగా చైతన్యం తీసుకురావడం కోసమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టుతున్నట్టు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిగారు పాల్గొని జెండా ఊపి ర్యాలీ ని ప్రారంబించారు గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు మంథని పుర వీదూలగుండా భారీ జాతీయ పతకం తో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూమన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచనల మేరకు మంథని పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించడానికి, జాతీయ సమగ్రతను అస్తిత్వాన్ని కాపాడం కోసం దేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకురావాలని దృఢ సంకల్పంతో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలువు నివ్వడం జరిగిందన్నారు.. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరేయాలని అన్నారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల ఆత్మార్పణ బలిదానాల వల్ల మనకు స్వాతంత్రం వచ్చిందని వారి యొక్క ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా విశ్వ గురువుగా చేస్తున్నారు అన్నారు. ఈకార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్, సుమారు వేయికి పైగా అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



పోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

డాక్టర్ నామని సునీత సత్యనారాయణ

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని పోచమ్మ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని డాక్టర్ నామని సునీత, డాక్టర్ నామని సత్యనారాయణ దంపతులు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలతో కలిసి పనిచేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి సేవాభావాన్ని అభినందిస్తూ కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి దంపతులు మరియు గ్రామ ప్రజలు బుధవారం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం డి మంజూరు,కొంక పోచయ్య,బొంకురి పోచం,రేండ్ల కుమారస్వామి,మల్యాల మోహన్, నూనే సారయ్య,జపతి శేఖర్, ఐట్ల రాజేశం,వేముల వెంకటేశ్వర్లు,రౌతు శివపటేల్, మెండ రాజమోళి, ఇరుగురాల సంతోష్, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యానికి ప్రతీక వందేమాతర గీతం

రామగిరి ప్రభాతవార్త



ఐకమత్యానికి ప్రతీక వందేమాతర గీతం అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ని అంగడి బజార్ వద్ద ప్రముఖ డ్యాన్సర్ కొరియోగ్రాఫర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో రూపొందించిన వందేమాతరం పాటను తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ఎంపీడీవో సాధినేని ప్రియాంక ఆర్ ఐ స్రవంతి గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు, పాటను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. మాతృత్వానికి ప్రతీక వందేమాతర గీతం అని కులమతాల కు అతీతంగా ఆలపించే గీతం వందేమాతరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ మాట్లాడుతూ.. వందేమాతరం గీతంలో తాను నటించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. అలాగే ఈ పాట మొత్తం గుండారం పరిసర ప్రాంతాల్లో తీయడం జరిగిందని దీనికిగాను కళాకారులు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. అలాగే పాటలో దాసరి రామస్వామి, జబ్బార్ ఖాన్ వీర్ల ప్రశాంత్, మ్యాజిక్ శశి, తజావత్ పవన్ కళ్యాణ్, ఆసంపల్లి సౌమ్య, మడిపోజు మోనిక, మరి పోజు మానస, గుగులోతు ధూన్సీ, శివ, నటించడం జరిగిందని పేర్కొన్నారు. కెమెరామెన్ గా ఉప్పు నారాయణ వహించగా ఎడిటింగ్ మెహబూబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్,దాసరి పల్లె ఉపసర్పంచ్ సతీష్, కార్యదర్శి బచ్చల ప్రసాద్,దామెర దేవయ్య, సామ్రాట్ రాజేష్, లల్లు, నగునూరి నరసయ్య, మెడగోని శ్రీనివాస్, కళాకారులు దాసరి రామస్వామి, మడిపోజు మానస, కాంపల్లి సౌమ్య పాల్గొన్నారు.

గ్రామాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్



రామగిరి ప్రభాతవార్త గ్రామాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, గడ్డి, మరియు,చెట్లకు,గడ్డి మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.

మహనీయుల విగ్రహాలు చైతన్య కేంద్రాలు

ముస్త్యాలలో గ్రామంలో మహనీయులు విగ్రహాల ఏర్పాటుకు స్థల పరిశీలన



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో డా. బీఆర్ అంబేద్కర్, కొమురం భీమ్, జ్యోతిరావు పూలే, కాన్సిరాం బిర్సా ముండా పెరియార్ భగత్ సింగ్ జగ్జీవన్ రామ్ బత్తిని మొగిలయ్య గౌడ్ అష్ఫా ఖుల్లా ఖాన్ సాకలి ఐలమ్మ ధూన్సీ లక్ష్మీ బాయి సావిత్రిబాయి పూలే, ఛత్రపతి షాహూ మహారాజ్ తదితర మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు బుధవారం స్థల పరిశీలన చేపట్టారు. మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య-నారాజు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య మాట్లాడుతూ దళిత, బహుజనుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు.సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలు అలంకరణ కోసం కాకుండా సమాజ ఆత్మగౌరవం, చరిత్రకు ప్రతీకలుగా నిలిచే చైతన్య కేంద్రాలని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ విలువలు, పూలే దంపతుల విద్యా స్ఫూర్తి, కొమురం భీమ్ జల్-జంగల్-జమీన్ హక్కుల స్ఫూర్తిని యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైసా రాజయ్య మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం, అధికారులు సహకరించాలని కోరారు. స్థానిక మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ,కలెక్టర్ తో పాటు సింగరేణి ఆర్ జి 1 జి ఎం పోలీస్ అధికారులు చొరవ తీసుకుని అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, నాయకులు బూడిద సమ్మయ్య, సురేష్, వెంకటేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

వన మహోత్సవం లో ఎంపీడీవో శైలజ రాణి సర్పంచ్ రేండ్ల శారద



రామగిరి ప్రభాతవార్త మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదామని ఎంపీడీవో బద్రి శైలజ రాణి సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పిలుపునిచ్చారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజ రాణి, గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కలిసి 120 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతనుచాటిచెప్పారు.అనంతరం వారు మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి చాలని సూచించారు. వృక్షాలు మన జీవనాధారమని, పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఏ పి ఓ మోనిక, ఏ పి ఎం పద్మ,ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య,ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి,వార్డు సభ్యులు రేండ్ల కుమారస్వామి,గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులపై కలెక్టర్‌కి వినతి

సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు కోరారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష ను సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు కలిసి పలు వినతిపత్రాలు అందించారు. రత్నాపూర్ టు రామగిరిఖిల్లా వరకు రోడ్డు వేయాలని మంత్రి శ్రీధర్ బాబు ను కోరగా నిధులు మంజూరు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ముందుగా గ్రామంలో రోడ్డు వెడల్పు చేసి తీర్మాణం తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. లక్ష్మీ నగర్ ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజిలకు రూ.కోటి కేటాయించిన పనులను త్వరగతిన ప్రారంభం అయ్యేలా చూడాలని కలెక్టర్ అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు కూడా నిధుల మంజూరు కు కూడా హామీ ఇచ్చారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి





వీణవంక, ప్రభాత వార్త:

కేంద్రములోని బిజెపి ప్రభుత్వము దేశాన్ని అప్పుల ఊబిలోకి కోరుకపోవడానికి ప్రధాని విధానాలే కారణమని,సామాన్యులపై ధరల భారం మోపుతున్నందున రానున్న రోజుల్లో బిజెపి పాలనకు చరమ గీతం పాడాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ సిపిఐ పార్టీ ఆదేశానుసారం ప్రజా జాత కార్యక్రమం చేపట్టారు.అందులో భాగంగా ఏడవ రోజు బుధవారం వీణవంక మండలానికి చేరుకోగా,గ్రామస్థులు ఘనస్వాగతం పలికి,ర్యాలీ నిర్వహించారు.అనంతరం మండల కార్యదర్శి ఇజ్జగిరి రాంగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై రోజు రోజుకు పెను భారం మోపుతుందని,విచ్చల విడిగా వంటగ్యాస్,పెట్రోల్, డీజిల్,నిత్యవసర ధరలు పెంచిందని ,దీంతో ప్రజల ప్రమాణాలు దెబ్బతిన్నాయన్నారు. అంతేకాకుండా బిజెపి అధికారంలో కి వచ్చినప్పుడు 55 లక్షల కోట్ల అప్పులుండా ,ఈ 12 ఏళ్లలో 214 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. ఉపాధి హామీ పథకాన్నీ మార్చి వికి జి రాంజీ ప్రవేశ పెట్టి,కూలీ పొట్టకొట్టిందన్నారు.కేంద్ర ప్రభుత్వానికి కను విప్పు కిగించేందుకు దేశ వ్యాప్తంగా. పాదయాత్రలు,ప్రచార జాతులు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చమని వివరించారు.ఈ కార్యక్రమములో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు స్వామి,కేదారి కో ఆర్డినేటర్ లు లక్ష్మీ న,సురేందర్ రెడ్డి,అశోక్,లక్ష్మారెడ్డి మహిళ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పద్మ,అంజలీల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన కౌన్సిలర్ స్వర్ణలత,నరేష్ గౌడ్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన సీర్ల అనిత రాణి అనారోగ్యంతో మృతి చెందగా ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలతనరేష్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.గత రెండు నెలలుగా అనారోగ్యం బారినపడగా కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం హైదరాబాద్ కు తరలించగా బుధవారం ఉదయం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. వారు హౌసింగ్ బోర్డ్ కాలనీలో గత 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ ప్రైవేటు నర్సుగా పని చేసేవారు. నిరుపేద కుటుంబానికి చెందిన సీర్ల అనిత రాణి దహన సంస్కారాల ఖర్చు కోసం వారి కుమారులైన గోపి సాయి లకు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలతనరేష్ గౌడ్ రూ 5000 ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హోదార్చి ధైర్యం చెప్పారు.

చెల్పూర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన గ్రామ శాఖ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, హుజూరాబాద్ మండల ఇంచార్జీ ఎర్ర ఆదిత్య మాదిగ ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీల ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కనకం రాజేందర్ మాదిగ, అధికార ప్రతినిధిగా వేల్పుల వినయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా శనిగరం తరుణ్ కుమార్ మాదిగ, కార్యదర్శిగా ఆకునూరి అజయ్ మాదిగ, కోశాధికారిగా అకినపల్లి అక్షయ్ మాదిగలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొంకటి రమేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా శనిగరం రాజేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మొలుగురి రమేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా ఆకినపల్లి రవి మాదిగ, కనకం రాజేందర్ మాదిగ, కోశాధికారిగా ఆకినపెల్లి ఆకాష్ మాదిగ, కార్యదర్శిగా పుల్ల అనిల్ మాదిగ, సహాయ కార్యదర్శిగా శనిగరపు నాగులు మాదిగ, కార్యవర్గ సభ్యుడిగా శనిగరపు రాజేందర్ మాదిగలు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంద రాజు మాదిగ, విశిష్ట అతిథులుగా జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్ర మాదిగ, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగలు హాజరై, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ...

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో దేశభక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీ పట్టణంలోని పలు ముఖ్య వీధుల గుండా జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తించారు. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... దేశభక్తి భావనను పెంపొందించడానికి, ప్రజల్లో జాతీయ ఐక్యతను చాటడానికే ప్రతి ఏటా మోడీ ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా అభియాన్ పేరిట కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, రాష్ట్ర బిజేవైఎం ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ పంజాల మనోజ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలు చైతన్య కేంద్రాలు

ముస్త్యాలలో గ్రామంలో మహనీయులు విగ్రహాల ఏర్పాటుకు స్థల పరిశీలన



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో డా. బీఆర్ అంబేద్కర్, కొమురం భీమ్, జ్యోతిరావు పూలే, కాన్సిరాం బిర్సా ముండా పెరియార్ భగత్ సింగ్ జగ్జీవన్ రామ్ బత్తిని మొగిలయ్య గౌడ్ అష్ఫా ఖుల్లా ఖాన్ సాకలి ఐలమ్మ ఝాన్సీ లక్ష్మీ బాయి సావిత్రిబాయి పూలే, ఛత్రపతి షాహూ మహారాజ్ తదితర మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు బుధవారం స్థల పరిశీలన చేపట్టారు. మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య-నారాజు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య మాట్లాడుతూ దళిత, బహుజనుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు.సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలు అలంకరణ కోసం కాకుండా సమాజ ఆత్మగౌరవం, చరిత్రకు ప్రతీకలుగా నిలిచే చైతన్య కేంద్రాలని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ విలువలు, పూలే దంపతుల విద్యా స్ఫూర్తి, కొమురం భీమ్ జల్-జంగల్-జమీన్ హక్కుల స్ఫూర్తిని యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైసా రాజయ్య మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం, అధికారులు సహకరించాలని కోరారు. స్థానిక మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ,కలెక్టర్ తో పాటు సింగరేణి ఆర్ జి 1 జి ఎం పోలీస్ అధికారులు చొరవ తీసుకుని అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, నాయకులు బూడిద సమ్మయ్య, సురేష్, వెంకటేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

వన మహోత్సవం లో ఎంపీడీవో శైలజ రాణి సర్పంచ్ రేండ్ల శారద



రామగిరి ప్రభాతవార్త మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదామని ఎంపీడీవో బద్రి శైలజ రాణి సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పిలుపునిచ్చారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజ రాణి, గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కలిసి 120 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతనుచాటిచెప్పారు.అనంతరం వారు మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. వృక్షాలు మన జీవనాధారమని, పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఏ పి ఓ మోనిక, ఏ పి ఎం పద్మ,ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య,ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి,వార్డు సభ్యులు రేండ్ల కుమారస్వామి,గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులపై కలెక్టర్‌కి వినతి

సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు కోరారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష ను సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు కలిసి పలు వినతిపత్రాలు అందించారు. రత్నాపూర్ టు రామగిరిఖిల్లా వరకు రోడ్డు వేయాలని మంత్రి శ్రీధర్ బాబు ను కోరగా నిధులు మంజూరు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ముందుగా గ్రామంలో రోడ్డు వెడల్పు చేసి తీర్మాణం తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. లక్ష్మీనగర్ ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజిలకు రూ.కోటి కేటాయించిన పనులను త్వరగతిన ప్రారంభం అయ్యేలా చూడాలని కలెక్టర్ అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు కూడా నిధుల మంజూరు కు కూడా హామీ ఇచ్చారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి





వీణవంక, ప్రభాత వార్త:

కేంద్రములోని బిజెపి ప్రభుత్వము దేశాన్ని అప్పుల ఊబిలోకి కోరుకపోవడానికి ప్రధాని విధానాలే కారణమని,సామాన్యులపై ధరల భారం మోపుతున్నందున రానున్న రోజుల్లో బిజెపి పాలనకు చరమ గీతం పాడాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ సిపిఐ పార్టీ ఆదేశానుసారం ప్రజా జాత కార్యక్రమం చేపట్టారు.అందులో భాగంగా ఏడవ రోజు బుధవారం వీణవంక మండలానికి చేరుకోగా,గ్రామస్థులు ఘనస్వాగతం పలికి,ర్యాలీ నిర్వహించారు.అనంతరం మండల కార్యదర్శి ఇజ్జగిరి రాంగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై రోజు రోజుకు పెను భారం మోపుతుందని,విచ్చల విడిగా వంటగ్యాస్,పెట్రోల్, డీజిల్,నిత్యవసర ధరలు పెంచిందని ,దీంతో ప్రజల ప్రమాణాలు దెబ్బతిన్నాయన్నారు. అంతేకాకుండా బిజెపి అధికారంలో కి వచ్చినప్పుడు 55 లక్షల కోట్ల అప్పులుండా ,ఈ 12 ఏళ్లలో 214 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. ఉపాధి హామీ పథకాన్నీ మార్చి వికి జి రాంజీ ప్రవేశ పెట్టి,కూలీ పొట్టకొట్టిందన్నారు.కేంద్ర ప్రభుత్వానికి కను విప్పు కిగించేందుకు దేశ వ్యాప్తంగా. పాదయాత్రలు,ప్రచార జాతులు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చమని వివరించారు.ఈ కార్యక్రమములో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు స్వామి,కేదారి కో ఆర్డినేటర్ లు లక్ష్మీ న్న,సురేందర్ రెడ్డి,అశోక్,లక్ష్మారెడ్డి మహిళ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పద్మ,అంజలీల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం జనసేనదే

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి





జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: హుజూరాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం పద్మశాలి భవనంలో బుధవారం విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జులు బండారి రాజ్‌కుమార్, కృష్ణప్రియలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్షాల విమర్శలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జనసేన పార్టీని తెలంగాణలో ఖిఆంధ్ర పార్టీఖి అని అనవసర విమర్శలు చేస్తున్న ఇతర రాజకీయ నాయకులకు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణలో పోటీ చేస్తున్న ఏ రాజకీయ పార్టీ కూడా కేవలం తెలంగాణకే పరిమితమైనది కాదు. ఈ విషయాన్ని గుర్తించి ఇతర పార్టీల నాయకులు విమర్శలు మానుకోవాలి" అని గళమెత్తి స్పష్టం చేశారు.

అవినీతి రహిత పాలనే జనసేన లక్ష్యం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అవినీతికి తావులేకుండా నిష్పాక్షికంగా పనిచేసేందుకు జనసైనికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకులను, ప్రజలను పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో జనసేన జెండా ఎగరడం ఖాయం

పార్టీ సిద్ధాంతాలు నచ్చి యువత పెద్ద సంఖ్యలో జనసేనలో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని, వారందరికీ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నట్లు వెల్లడించారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, అన్ని స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరడం ఖాయమని, ఈ లక్ష్య సాధన కోసం జనసైనికులు మరింత చురుగ్గా, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు వంశీ, కుమార్, వినోద్, పల్లపు తేజ, రాజ్ కుమార్ లతో పాటు కార్యకర్తలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లాంబాడీ సోదరీమణులతో మనాలి రాజ్ ఠాకూర్ తీజ్ సంబరాలు



ఎన్టీపీసీ, ప్రభాతవార్త:

రామగుండం 1వ డివిజన్‌లో లాంబాడీ సోదరీమణులు ఘనంగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలతో కలిసి నృత్యాలు చేస్తూ, ప్రత్యేక పూజల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనాలి మాట్లాడుతూ లాంబాడీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవని, వాటిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మడిపల్లి విజయ మల్లేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లాంబాడీ సోదర సోదరీమణులు

ఆగస్టు 31లోగా చేయూత పెన్షన్ల పూర్తి డేటా సేకరణ.

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో చేయూత పెన్షన్లకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను ఆగస్టు 31, 2026లోగా సేకరించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి ఆదేశించారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మాట్లాడుతూ ప్రతి వార్డులో కౌన్సిలర్ల సహకారంతో వార్డు ఆఫీసర్లు ఇంటింటికీ వెళ్లి చేయూత పెన్షన్లపై వివరాలు సేకరించాలని సూచించారు. ప్రతి వార్డులో పెన్షన్ అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పొందని వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని తెలిపారు. చేయూత పెన్షన్లలో వితంతు, ఒంటరి మహిళ, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు తదితర అర్హులైన వారు ఎవరైనా పెన్షన్ పొందకుండా ఉన్నట్లయితే వారిని గుర్తించి, మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక పెన్షన్ దరఖాస్తు కేంద్రం ఏర్పాటు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం అందేలా ఇంటింటికీ వెళ్లి పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి, ఎలాంటి అర్హుడు కూడా పథకానికి దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, జేఏఓ రాజశేఖర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, టీపీబీవో దీపిక, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంట ప్రణాళికపై రైతులకు ప్రత్యేక అవగాహన

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ అధ్యక్షతన బుధవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పున్నంచందర్ రైతులకు ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ (కంటింజెన్సీ) పంటల పైన అవగాహన కల్పించారు. వరి పంట పూర్తిగా నీటి ఆధారిత పంట చివరి వరకు నీటి అవసరం ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితులలో తక్కువ వర్షపాతం వలన పంట చివరి వరకు నీరు లభించే అవకాశం లేదు. తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలు ఐన మొక్కజొన్న, వేరుశనగ పప్పు దినుసులు పండించి లబ్ధి పొందాలని కోరడం జరిగింది. అలాగే ప్రభుత్వం ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు వివరాలు అందిస్తున్న సబ్సిడీ వివరాలను రైతులకు వివరించి, ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ మొక్క జొన్న, వేరుశనగ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ స్ప్రింక్లర్ లను అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అమృత వర్షిణి, వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య , వార్డు సభ్యులతో పాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలంపెద్దాపూర్ గ్రామంలో బుధవారం విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల అశోక్ గౌడ్ తో కలిసి కంకణాల జ్యోతిబసు పాల్గొని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకుకులాలకు,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశభక్తి చాటుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకేండ్ల నరసయ్య,జక్కని ఉమేష్,కొక్కుల భద్రయ్య,కల్లపెల్లి అంజయ్య,మహేష్, తదితరులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగ్రహం

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలను రాజకీయం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్న హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరుపై కాంగ్రెస్ పార్టీ నాయకుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, మొలుగూరి సదయ్య, సాయిని రవి లతో పలువురు హాజరై మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం అత్యంత హేయమైన చర్య అని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ, స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. అధికారిక వేదికపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్ ల సమక్షంలో కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు, చేసిన రచ్చ ఆయన అహంకారానికి పరాకాష్ట అని నాయకులు ధ్వజమెత్తారు. గత రెండున్నరేళ్లుగా ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా ఉండి కూడా స్థానిక లబ్ధిదారులకు ఇళ్లు పూర్తి చేసి ఇవ్వడంలో ఘోరంగా విఫలమైన కౌశిక్ రెడ్డి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించి ఇళ్లను పూర్తి చేస్తుంటే ఓర్వలేక దొంగ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నభిన్నమైనా, ప్రజా ప్రభుత్వం పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను నిర్మించి ఇస్తోంది.. కౌశిక్ రెడ్డి అసత్యాలు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ, మంత్రులపైకి దూసుకెళ్లే ఇలాంటి రౌడీ రాజకీయాలను హుజురాబాద్ ప్రజలు గమనిస్తున్నారని, ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే నియోజకవర్గంలో ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించినా హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమనేని పరశురాం రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, గడ్డం దీక్షిత్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దొడ్డే శ్రీకాంత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ ఎగిత అశోక్, చంద రాజు, ఒగ్గు రమేష్, యాట్ల అశోక్ రెడ్డి, రామ్మోహన్, మాచర్ల రాజు, దొగ్గల శ్రీనివాస్ యాదవ్, భాస్కర్, పంజాల అజయ్, బొంగోని వీరన్న, చిన్నింటి నాగేంద్ర, సజ్జు, సన్నీ, రాజకుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అభయ సూపర్ కోప్స్ ఆధ్వర్యంలో మహిళలకు పోలీస్ శిక్షణ

కరీంనగర్ జిల్లా లో 16 నుండి శిక్షణ ప్రారంభం

100 రోజులు ఉచిత భోజనం, శిక్షణ

జిల్లా కోఆర్డినేటర్ ఆరెల్లి అరుణ

మానకొండూర్, ప్రభాతవార్త : తెలంగాణ పోలీసు ఉద్యోగం కోసం ప్రయత్నించే పేద మహిళలకు అభయ సూపర్ కోప్స్ ఆధ్వర్యంలో 100 రోజులు ఉచితంగా శిక్షణను అందించనున్నట్లు అభయ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఆరెల్లి అరుణ ప్రభంజన్ బుధవారం తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిగల్ రేక్స్‌నార్డ్ ఆర్థిక సాయంతో, వివిఆర్ లాజిక్స్ భాగస్వామ్యంతో. సీఐ. జగదీశ్వర్ పర్యవేక్షణలో తెలంగాణ లోని నిరుపేద మహిళలకు పోలీసు ఉద్యోగాల శిక్షణ కోసం ఉచిత వసతి భోజనం, 100 రోజుల గురుకుల శిక్షణ అందిస్తున్నారని పేద మహిళ యువత సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఇబ్రహింపట్నంలోని అభయ ఆనంద నిలయం లో ఎంపిక చేసిన 150 మంది నిరుపేద మహిళలకు అత్యున్నత అధ్యాపకులచే శిక్షణ అందించనున్నారు. శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం రావాలన్న దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అభయ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బాలచంద్ర స్వామీజీ కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. 100 రోజుల పోలీస్ శిక్షణలో కానిస్టేబుల్,ఎస్సై శిక్షణను మహిళలకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. పోలీస్ శిక్షణలో ఫిజికల్ ట్రైనింగ్, మెటీరియల్, పుస్తకాల అందిస్తూ, ప్రతిరోజు 8 గంటల పాటు శిక్షణ తరగతులను అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ పట్టణ కేంద్రంలో గీతా భవన్ సమీపంలో ఈనెల 16 నుండి పోలీస్ శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నా యని, ఉత్సాహవంతమైన మహిళలు ఆగస్టు 16 లోపు క్రింద ఇవ్వబడిన లింకు ద్వారా ఆన్లైన్ లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మనవరాలి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శంషాబాద్‌లోని ఎస్ ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్లో పొన్నం రవిచంద్ర గౌడ్ మనవరాలు చిన్నారి సిద్ధిక మొదటి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై చిన్నారికి హృదయపూర్వక ఆశీస్సులు అందించారు.తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, మాజీ సీనియర్ మంత్రి,తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ గొడిసెల రాజేశం గౌడ్ ఈ వేడుకకు హాజరై చిన్నారి సిద్ధికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వీరితో పాటు జగిత్యాల ప్రముఖ వ్యాపారవేత్త గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కూడా పాల్గొని చిన్నారి సిద్ధికకు శుభాకాంక్షలు తెలిపారు.చిన్నారి ఆయురారోగ్యాలతో, ఆనందసంతోషాలతో విజయవంతంగా ఎదగాలని వారు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,ప్రముఖులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలి

ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వైద్య విద్య ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలను కేంద్ర పరిధి నుంచి తొలగించి, తిరిగి రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించేలా తగిన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీకి బుధవారం లేక రాశారు చేశారు.ఈ మేరకు ఆయన ప్రధానికి లేఖ రాశారు.దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరుగుతున్న నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజీలు,అవకతవకలు చోటుచేసు కుంటుండటంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని,విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఆయా రాష్ట్రాలే స్వయంగా ప్రవేశ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేవని,ప్రస్తుత కేంద్రీకృత విధానం వల్ల స్థానిక విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించే అవకాశాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత కేసీఆర్ ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేసి సుమారు పదివేల మెడికల్ సీట్లను అందుబాటులోకి తెచ్చిందని,అయితే నీట్ విధానం వల్ల స్థానికులకు దక్కాల్సిన 85 శాతం కోటా సీట్లకు గండి పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా పేపర్ లీకేజీలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడటం లేదని,ఇటీవల ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో చోటుచేసుకున్న వరుస లీకేజీలపై జెన్‌జీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుండటమే ఇందుకు నిదర్శనమని తెలిపారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆయా రాష్ట్రాలే సొంతంగా వైద్య ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునేలా చట్టసవరణ చేయాలని డిమాండ్ చేశారు.

ఎరువుల పంపిణీలో నూతన విధానం

ఆగస్టు 13 నుండి ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా మాత్రమే ఎరువుల పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:

రైతులకు ఎరువులు పారదర్శకంగా,అవసరానికి అనుగుణంగా, సులభతరంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ అనే నూతన డిజిటల్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చింది.ఈ విధానంలో భాగంగా 2026 ఆగస్టు 13వ తేదీ నుండి జూలపల్లి మండలంలోని రైతులకు ఎరువుల పంపిణీ పూర్తిగా ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే నిర్వహించబడుతుంది.ఇప్పటి వరకు అమలులో ఉన్న విధానానికి భిన్నంగా,ఇక పై రైతులు తమ సాగు అవసరాలకు అనుగుణంగా ముందుగానే యాప్‌లో నమోదు చేసుకుని ఎరువులను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.రైతు వివరాలు,సాగు భూమి,పంట వివరాలు,అవసరమైన ఎరువుల సమాచారం ఆధారంగా ఎరువుల పంపిణీ ప్రక్రియ జరుగుతుంది.దీనివల్ల రైతులకు అవసరమైన ఎరువుల ప్రణాళిక మరింత సమర్థవంతంగా రూపొందించబడటంతో పాటు పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుంది. ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో రైతులు ఎలా నమోదు చేసుకోవాలి? రైతులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు చేసుకోవాలి.ఫార్మర్ ఐడి ఉన్న రైతులు ఫార్మర్ ఐడి లేదా ఆధార్ సంఖ్య ద్వారా లాగిన్ అయ్యి,ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా తమ వివరాలను ధృవీకరించుకోవచ్చు.ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత రైతు భూమి వివరాలు స్వయంచాలకంగా యాప్‌లో అందుబాటులోకి వస్తాయి.ఫార్మర్ ఐడి లేని రైతులు ఆధార్ సంఖ్యతో ఈ కేవైసీ పూర్తి చేసి,ఓటిపి ధృవీకరణ అనంతరం నమోదు ప్రక్రియను కొనసాగించవచ్చు.భూమి వివరాలు కనిపించకపోతే ఏమి చేయాలి?కొంతమంది రైతుల భూమి వివరాలు ఫార్మర్ రిజిస్టర్ లో అందుబాటులో లేకపోవచ్చు.అలాంటి సందర్భాల్లో యాప్‌లో ఉన్న సైన్క్ ల్యాండ్స్,ఫార్మర్ రిజిస్టర్ సదుపాయాన్ని ఉపయోగించి భూమి వివరాలను సమకాలీకరించుకోవచ్చు.అయినప్పటికీ భూమి వివరాలు అందుబాటులోకి రాకపోతే ద్వారా భూమి వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది.ఇందులో రైతులు తమ యాజమాన్య హోదా లేదా సాగుదారునిగా సంబంధించిన వివరాలను నమోదు చేసి భూమి వివరాలను సమర్పించవచ్చు.పంట వివరాలు నమోదు తప్పనిసరి:భూమి వివరాలు నమోదు పూర్తయిన తర్వాత రైతులు ప్రస్తుత సీజన్‌లో సాగు చేయబోయే పంటను తప్పనిసరిగా ఎంపిక చేయాలి.అనంతరం ఏ భూమికి ఎరువులు అవసరమో ఆ భూమిని ఎంపిక చేసి,ఆయా పంటలకు అవసరమైన ఎరువుల వివరాలను నమోదు చేయాలి.యాప్‌లో భూమి విస్తీర్ణం,ఎంపిక చేసిన పంట ఆధారంగా కూడా అందుబాటులో ఉంటుంది.రైతులు అవసరాన్ని బట్టి సూచించిన పరిమాణాన్ని లేదా తమ అవసరానికి అనుగుణంగా పరిమాణాన్ని ఎంపిక చేసుకోవచ్చు.ఎరువుల బుకింగ్ – క్యూఆర్ కోడ్ విధానం రైతులు తమకు అనుకూలమైన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఎంపిక చేసిన తర్వాత దరఖాస్తు సమర్పిస్తే,యాప్‌లో క్యూఆర్ కోడ్,టోకెన్ నెంబర్ రూపొందుతుంది.ఆ క్యూఆర్ కోడ్ ఆధారంగా రైతులు ఎరువులను పొందవచ్చు.రైతు స్వయంగా లేదా తాను అధీకరించిన వ్యక్తి ద్వారా కూడా ఎరువులు స్వీకరించే సౌకర్యం ఈ యాప్‌లో కల్పించబడింది.రైతులకు కలిగే ప్రయోజనాలు.ఈ నూతన విధానం ద్వారా రైతుల వివరాలు,సాగు భూమి,సాగు పంట ఆధారంగా ఎరువుల అవసరాన్ని ముందుగానే అంచనా వేయడం సులభమవుతుంది.అలాగే ఎరువుల పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా,క్రమబద్ధంగా సాగేందుకు అవకాశం కలుగుతుంది.రైతులు తమ దరఖాస్తు స్థితిని యాప్ ద్వారా తెలుసుకోవడంతో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా సులభంగా ఎరువులు పొందగలుగుతారు.రైతులకు మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష విజ్ఞప్తిజూలపల్లి మండలంలోని రైతులందరూ ఎరువుల అవసరం వచ్చిన తర్వాత కాకుండా,ముందుగానే ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరడమైనది.ఫార్మర్ ఐ డి, ఆధార్,మొబైల్ నంబర్,భూమి వివరాలు సిద్ధంగా ఉంచుకొని నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు.యాప్ వినియోగంలో ఏవైనా సందేహాలు లేదా నమోదు సంబంధిత ఇబ్బందులు ఎదురైనట్లయితే,తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి(ఎఈఓ) లేదా ఎరువుల విక్రయ కేంద్రాలను సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చు.రైతులు ఈ నూతన విధానాన్ని సద్వినియోగం చేసుకొని,2026 ఆగస్టు 13వ తేదీ నుండి అమలులోకి రానున్న ఎఫ్ఎఫ్ఎస్ విధానానికి పూర్తిస్థాయిలో సహకరించాలని మండల వ్యవసాయ శాఖ విజ్ఞప్తి.

పోలీస్ వాహనాల పనితీరు, భద్రతా సామగ్రిని తనిఖీ చేసిన రామగుండం సీపీ

పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల వాహనాలపై కమిషనరేట్‌లో ప్రత్యేక సమీక్ష

వాహనాల్లో ప్రథమ చికిత్స పెట్టె, రక్షణ కవచాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని పోలీస్ స్టేషన్లకు చెందిన వాహనాలు నిరంతరం అందుబాటులో ఉండేలా, ప్రజలకు అందించే సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వాహనాల్లోని సమాచార ప్రసార పరికరాల పనితీరును పరిశీలించారు. అదేవిధంగా ప్రతి పోలీస్ వాహనంలో ప్రథమ చికిత్స పెట్టె, అత్యవసర దీపం, తాళ్లు, ట్రాఫిక్ కోన్లు, నేరస్థల రక్షణ రిబ్బన్లు, రక్షణ సామగ్రి కిట్‌లో భాగంగా హెల్మెట్, రాళ్ల దాడి నుంచి రక్షణ కవచం, లాఠీ, శరీర రక్షణ కవచం, ప్రతిఫలించే భద్రతా జాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వాహనాల నిర్వహణలో లోటుపాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి సరిదిద్దాలని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ప్రతి నెలా సమర్పించాలని మోటారు వాహనాల అధికారులను ఆదేశించారు. పోలీస్ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వాటిని ఎల్లప్పుడూ మంచి స్థితిలో ఉంచాలని వాహన డ్రైవర్లకు సూచించారు.

ఎఫ్ ఎల్ ఎన్ ప్యానల్ ఇన్స్ పెక్షన్ టీం నిబంధనల ప్రకారం నియమించాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



జగిత్యాల జిల్లాలో ఏర్పడిన ఎఫ్ ఎల్ ఎన్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం నియా మాకాలను గతంలో మాదిరిగానే నిబంధనలకు అనుగుణంగా రాత పరీక్ష నిర్వహించి నియామకాలు చేపట్టాలని, గత విద్యా సంవత్సరం పనిచేసిన ఇన్స్పెక్షన్ టీం లకు రవాణా భత్యాలను చెల్లించాలని జిల్లా విద్యాధికారి కే. రాముకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవేల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ లు వినతి పత్రం అందజేశారు.

అత్యంత నిరుపేద శవాన్ని స్వగ్రామానికి చేర్చడానికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చొరవ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా రాయికల్ మండల మహితాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ కోరిక మేరకు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్ళి 5వేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.నిరుపేద అయిన దుమల రవి శవానికి మహితాపూర్ గ్రామ పంచాయతీ,కుల సంఘం ఆధ్వర్యం లో అంత్యక్రియలు ఏర్పాటు అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ వార్డు ను



పరిశీలించిన ఎమ్మెల్యే.జగిత్యాల పాత బస్టాండ్ ఆసుపత్రి లో జ్వరం,దగ్గు,బీపీ,షుగర్,వాంతులు,విరేచనాలు,కీళ్ల నొప్పులు,బొక్కల సంబంధించి వైద్యులు అందుబాటులో ఉన్నారు.ప్రజలు వైద్య సేవలను ఉపయోగించుకోవాలి అన్నారు.త్వరలో ట్రామా సెంటర్ అందుబాటులోకి రానుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ విజయ్ రెడ్డి,నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,కూతురు శేఖర్,ముతులపురం శేఖర్,గంగాధర్,వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు నిరంతరం ఫాగింగ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



దోమల నియంత్రణకు మున్సిపల్ ఆధ్వర్యంలో నిరంతరం ఫాగింగ్ కార్యక్రమాలు చేపడుతున్నామని మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు షాద్మా రైస్ తెలిపారు.బుధవారం స్థానిక 23వ వార్డులో నిర్వహించిన ఫాగింగ్ కార్యక్రమాన్ని ఆమె దగ్గరుండి పర్యవేక్షి ంచారు. వార్డులోని పలు ప్రాంతాల్లో ఫాగింగ్ సిబ్బందితో ఫాగింగ్ చేయించారు.ఈ సందర్భంగా షాద్మా రైస్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల బెడద పెరిగే అవకాశం ఉందని, దోమల కారణంగా ప్రజలు జ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.మున్సిపల్ ఆధ్వర్యంలో దోమల నియంత్రణకు ప్రతిరోజూ ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, దోమల నివారణకు ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్‌కు మెమోరాండం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ నాయకులు తహసీల్దార్ బీఎస్ఎస్ వరప్రసాద్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు సంబంధించిన ఐదు కరువు భత్యం (డీఏ) వాయిదాలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గాదె శ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షులు డి. శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి టి. ఇమ్మాన్యూయల్, కార్యదర్శులు ఎస్. మమత, ఎం. స్వామి, టి. త్రినాథ్, ఉపాధ్యాయులు రవీందర్, శివ, కార్తీక్, కేజీబీవీ ఉపాధ్యాయులు శారద, అరుణ, మాధురి, సరిత, రాధిక, సుమలత పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

- ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ రేణుకుంట్ల సాగర్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త: ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ మహాసభను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా ఇన్‌చార్జ్ రేణుకుంట్ల సాగర్ పిలుపునిచ్చారు. బుధవారం చెట్టుపెల్లి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో బంగారు హరిదాస్ మాదిగ, పోడేటి సురేష్, గొగ్రె శ్రీను, తిమ్మని రాజాం, కనక గంగాధర్, కొత్తూరి నర్సయ్య, కనక దినేష్, దిలీప్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల కొనుగోళ్లు యాప్ ద్వారా ప్రారంభం

- మండల వ్యవసాయాధికారి దీపిక

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

రైతులు యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఇప్పటివరకు 34005 యూరియా బస్తాలను విజయవంతంగా కొనుగోలు చేశారని,నూతనంగా ఎరువుల కొనుగోలు యాప్ ఎఫ్.ఎఫ్.ఎస్ అందుబాటులోకి వస్తుందని మండల వ్యవసాయ అధికారి దీపిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగావ్యవసాయాధికారి దీపిక మాట్లాడుతూ..ప్రస్తుత యూరియా యాప్ ఈరోజు వరకు మాత్రమే పనిచేస్తుందని,తదుపరి అన్ని రకాల ఎరువుల బుకింగ్ కోసం ఫ్రెమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్(ఎఫ్.ఎఫ్.ఎస్)యాప్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ఇట్టి యాప్ వినియోగానికి ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకుని,ఆధార్ లేదా ఫార్మర్ ఐడి ద్వారా లాగిన్ అయి సర్వే నంబర్ వారీగా పంట వివరాలు నమోదు చేసి,ఎరువులు డీలర్‌ను ఎంపిక చేసుకుని బుక్ చేసుకోవాలని సూచించారు.బుకింగ్ అనంతరం వచ్చే క్యూఆర్ కోడ్‌ను డీలర్‌కు చూపించి ఎరువులు పొందవచ్చని,రైతులందరూ కొత్త యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలి

- మంత్రి శ్రీధర్‌బాబును కోరిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించి చెరుకు రైతులను ఆదుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరారు.బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబును జువ్వాడి కృష్ణారావు కలిసి చెరుకు రైతుల సమస్యలను వివరించారు.ఇటీవల కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఫూజంగి నందయ్యతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమాల అమలుతీరును పరిశీలించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలతో నిర్వహించిన పునఃశ్చరణ కార్యక్రమంలో స్థానిక చెరుకు రైతులు తమ సమస్యలను జువ్వాడి కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అందులో భాగంగానే బుధవారం మంత్రి శ్రీధర్‌బాబును కలిసి రైతుల సమస్యలను వివరించారు.ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు సాగు చేస్తున్న రైతులు ప్రస్తుతం తమ పంటను దూర ప్రాంతంలోని కామారెడ్డి ఫ్యాక్టరీకి తరలించాల్సి రావడంతో రవాణా ఖర్చులు భారీగా పెరుగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా దూర ప్రాంతానికి తరలించడం వల్ల చక్కెర రికవరీ శాతం కూడా తగ్గుతోందని పేర్కొన్నారు.రైతులపై పడుతున్న అదనపు భారాన్ని దృష్టిలో ఉంచుకొని చెరుకు రవాణాకు టన్నుకు రూ.400 చొప్పున రవాణా చార్జీలు చెల్లించాలని జువ్వాడి కృష్ణారావు మంత్రిని కోరారు. అదే సమయంలో ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని వెంటనే పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్యాక్టరీ పునఃప్రారంభం కోసం ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని చెరుకు రైతులు కోరుతున్నారు.



శృంగేరి పీఠాధిపతులను కలిసిన ప్రతినిధుల బృందం

- పీఠాధిపతులకు వేములవాడ ఆలయ అభివృద్ధిపై వివరించిన ప్రభుత్వ విప్
- ఆగమ శాస్త్రం, భక్తుల మనోభావాలకు అనుగుణంగానే రాజన్న ఆలయ అభివృద్ధి: ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త:

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై శృంగేరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి, శ్రీశ్రీశ్రీ విధుశేఖర స్వామివారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్‌డి వేములవాడ శ్రీనివాస్, ఎండోమెంట్ కమిషనర్ హనుమంత రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద హరి, విటిడిఎ వైస్ చైర్మన్ గరిమ అగ్రవాల్, ప్రతినిధుల బృందం బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు జరిగిన పనులు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నమూనాలు, ఫొటోలను పీఠాధిపతికి వివరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం సుమారు 2వేల కోట్ల నిధులు కేటాయించారని, గోదావరి పుష్కరాల కోసం 1000 కోట్ల నిధులు మంజూరు చేశారని స్వామివారికి వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భాగంగా గతంలో చెప్పినట్లుగానే గర్భాలయంలో, మహా మండపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చడం లేదని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటికే రూ.250 కోట్ల మేర నిధులు కేటాయించి పనులు కొనసాగిస్తున్నామని, దాదాపు 55శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఆలయ అభివృద్ధి కోసం గతంలో రూ.50కోట్లు, అనంతరం రూ.100కోట్లు,




తాజాగా రూ.99.40కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. 1973లో నిర్మించిన ప్రస్తుత శిఖరం, భవిష్యత్‌లో బంగారు తాపడం చేసుకునే అవకాశం ఉండేలా శిలామయంగా శిఖర స్థాయిని మరింత పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నారమని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనివెట్టి మండపాన్ని ఆధునికంగా నిర్మిస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆగమ శాస్త్రం, భక్తుల మనోభావాలు, శృంగేరి పీఠాధిపతుల సూచనలకు అనుగుణంగానే రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వారి వెంట ప్రతినిధి బృందంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఇన్‌ఛార్జి స్థానాచార్యులు ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శరత్ శర్మ, శృంగేరి పీఠం తెలంగాణ రాష్ట్ర బాధ్యతలు వ్యాసోజుల రాధాకృష్ణ శర్మ బుధవారం కలిశారు.

ఉపాధ్యాయుల పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

చందుర్తి : ప్రభాతవార్త

ఉపాధ్యాయుల పిఆర్ సిని తక్షణమే ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి నేతలు అన్నారు. ఉపాధ్యాయ పోరాట సంఘాల కమిటీ ఆధ్వర్యంలో అవరిస్కృతంగా ఉన్నటువంటి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై దశలవారి పోరాటంలో భాగంగా బుధవారం చందుర్తి మండల తహసిల్దార్ భూపతికి ముఖ్యమంత్రికి చేరేవిధంగా మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి నేతలు మాట్లాడుతూ 2023 జులైలో ప్రకటించాల్సిన పిఆర్సి ఇప్పటి వరకు ఎలాంటి ఊసే లేదని, లేకపోగా 6డిఎలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం,సుప్రీంకోర్టు డిఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలని సూచించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉదాసీనంగా వ్యవహరిస్తు దన్నారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, 27 వేల పాఠశాల మూసివేతను నిరిసిస్తూ అదేవిధంగా డిఈఓ, డిప్యూటీ డి ఈ ఓ. ఎంఈఓ పోస్టల ను వెంటనే మంజూరు చేయాలని, హెల్త్ కార్డులను



వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్లతో నాలుగు దశలుగా పోరాట కార్యక్రమాలను చేపట్టిందన్నారు. దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల తాసిల్దారులకు భాగస్వామ్య సంఘ నాయకులు చందుర్తి మండల తాసిల్దార్ కు మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సంఘం నాయకులు వంగ తిరుపతి, మందాడి శ్రీనివాస్, ఎడ్ల కృష్ణ చైతన్య, గుండబోయిన శ్రీనివాస్ యాదవ్, తక్కెళ్ల లచ్చిరెడ్డి, అంబటి శంకర్,గుడిమల్ల సురేష్,కొత్తూరి శ్రీధర్, జలంధర్ రెడ్డి,అగ్రవచారి. బాలకిషన్ బండ శంకర్, ప్రసాద్, రవికుమార్, మహేష్ పాల్గొన్నారు.

ఏజీపీ ఉప్పు రాజ్ కుమార్ కు పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సీనియర్ న్యాయవాది,ఏజిపి ఉప్పు రాజ్‌కుమార్ తండ్రి ఉప్పు లక్ష్మయ్య ఇటీవల మరణించగా, ఆయన కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్,మాదిగ మహాశక్తి రాష్ట్ర నాయకులు ఆసంపల్లి వాను, తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ బుధవారం పరామర్శించారు.లక్ష్మయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏజీపీ ఉప్పు రాజకుమార్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారితోపాటు తెలంగాణ అంబేద్కర్ మామిడిపల్లి బాపయ్య, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కూలింది.. గూడు కరువైంది

వరుస వానలతో కూలిన ఇల్లు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



వరుస వానలతో ఇల్లు కూలిపోయి ఉండడానికి నీడ కరువైంది. కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన శ్రీరామోజి సుజాత కు చెందిన ఇల్లు కూలిపోయింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షం ఇంటిపై కప్పుతో పాటు గోడలు కూడా కూలిపోవడంతో సుజాత ఉండడానికి నీడ లేక ఇబ్బందులు పడుతుంది. కూలిన ఇల్లుకు పరిహారం అందించి తనను ఆదుకోవాలని అధికారులను వేడుకుంటుంది.

తప్పిపోయిన వ్యక్తిని కుటుంబానికి అప్పగించిన పోలీసులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



కుటుంబ గొడవలతో ఇల్లు వదిలి వెళ్లిన గోచిపాకల శ్రీనుబాబు (26) ఆచూకీని కరీంనగర్ రూరల్ పోలీసులు కనిపెట్టారు.తీగలగుట్టపల్లికి చెందిన శ్రీనుబాబు దంపతుల మధ్య వివాదంతో మనస్తాపం చెంది ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయి ఏపీలో కూలి పనులు చేసుకుంటున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఆంధ్ర-రాయలసీమ ప్రాంతాల్లో ప్రకటన విడుదల చేయగా ఓ స్థానికుడి సమాచారంతో అతడిని స్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం దంపతులకు కౌన్సెలింగ్ ఇచ్చి ఒకటి చేసి పంపించినట్లు ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

ఇజ్రాయెల్ లో ఉద్యోగాలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), ఇజ్రాయెల్ కేర్గివర్(సంరక్షకుడు/సంరక్షకురాలు)ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారిణి సత్తమ్మ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటన వెల్లడించారు.

సర్పంచుల తల్లిదండ్రులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల రూరల్ అనంతారం గ్రామ సర్పంచ్ మహేష్ తల్లి బత్తిని రాజవ్వ,అలాగే మోతే గ్రామ సర్పంచ్ సంగేపూ మహేష్ తండ్రి రాజయ్య అనారోగ్యంతో జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ క్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బాధితులను పరామర్శించి,వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు.వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచిస్తూ, సర్పంచ్‌ల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సెస్ వైస్ చైర్మన్ ను పరామర్శించిన చల్మెడ

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి గారి సోదరుడు దేవరకొండ మురళి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్ట వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సీనియర్ నాయకులు వంశీకృష్ణ, శివతేజ, రత్నకర్ , మందాల శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

యువత ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలి

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త ;

యువత తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా యువత కు అంతర్జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ యువత తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని అని ఎంచుకున్న లక్ష్యాల కోసం మహనీయుల స్ఫూర్తి తో ముందుకు వెళ్ళాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాజు, వేణు, శ్రేయస్ తదితరులు పాల్గొన్నారు.

కొల్వాయి అక్షర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విద్యతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ..
బీర్ పూర్ ప్రభాత వార్త.



సామాజిక బాధ్యతలో భాగస్వామ్యమవుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల యాజమాన్యం మరో విశిష్ట సేవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. లయన్స్ క్లబ్ మరియు కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాలల సంయుక్త సహకారంతో మంగళవారం అక్షర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ శిబిరానికి పరిసర గ్రామాల నుండి ప్రజలు విశేషంగా తరలివచ్చారు.డాక్టర్ భాస్కర్ మాడేకర్ నేతృత్వంలోని నిపుణులైన వైద్య బృందం మొత్తం 60 మందికి అధునాతన పరికరాలతో కంటి పరీక్షలు పూర్తి చేశారు. అందులో 20 మందికి కంటి చూపు సమస్య తీవ్రంగా ఉండి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. అలా ఎంపిక చేసిన రోగులను ఉచిత మెరుగైన చికిత్స, శస్త్రచికిత్సల కోసం లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సు ద్వారా కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంగా అక్షర పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి మాట్లాడుతూ... మానవ శరీరంలో అత్యంత కీలకమైనది కంటి చూపు. దృష్టి లోపాలు ఉంటే జీవితంలో ఏ పనీ సరిగ్గా చేసుకోలేమని, కంటి ఆరోగ్యాన్ని నిరక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి అని వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే సంకల్పంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులోనూ అక్షర పాఠశాల ఆధ్వర్యంలో ఇటువంటి అనేక రకాల సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ ఉదార నిర్ణయంపై మరియు చేస్తున్న నిరంతర సామాజిక సేవలపై స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ జనార్దన్ సిందే, ట్రెజరర్ అప్పల రాజలింగం,వివిధ గ్రామాల ప్రజలు, వైద్య బృందం, ప్రాథమిక చికిత్స వైద్యులు సాయి, మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ చేపట్టారు. శ్రీ ఫణీంద్ర శర్మ వైదిక నిర్వహణలో ముందుగా సామూహిక గోపూజ, అన్నపూర్ణ మాత పూజ సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా సుమారు 800 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ప్రతి అమావాస్య నాడు పితృదేవతల ప్రీత్యర్థం, లోకకల్యాణం కోసం అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ వాట్సాప్ గ్రూప్ సభ్యుల సహకారంతో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో గత 13 నెలలుగా నిరంతరాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నిర్వాహకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట పీఏసీఎస్ చైర్మన్‌గా వెంకట రమణారెడ్డి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త





ఇల్లంతకుంట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా ఊటుకూరి వెంకట రమణారెడ్డి, వైస్ చైర్మన్ గా యాస తిరుపతి ఎంపిక య్యారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వీరి ఎంపికకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది.వీరితోపాటు 11 మంది డైరెక్టర్లను కూడా నియమించినట్లు సమాచారం.చైర్మన్‌గా ఎంపికైన వెంకట రమణారెడ్డి గతంలో మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేశారు.గత కొన్నేళ్లుగా రైతులతో ఆయనకు ఉన్న సత్సంబంధాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది.పీఏసీఎస్ ద్వారా రైతులకు అందుతున్న సేవలను మరింత విస్తృతం చేయాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు. కొత్తగా ఎంపికైన చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లకు పలువురు అభినందనలు తెలిపారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



బీజేపీ జాతీయ,రాష్ట్ర ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి ఆధ్వర్యములో ముస్తాబాద్ మంగళగడ్డ వీరాంజనేయ స్వామి దేవాలయం నుండి మండలములోని ప్రధాన రహదారి వెంబడి హర్ ఘర్ తీరంగా ర్యాలీ సుమారు 50 మందితో బుధవారం ర్యాలీ తీయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుమ్మరి శంకర్,జిల్లా ఉప అధ్యక్షులు శీలం రాజు,మల్లారావు సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్,మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, బుచ్చెల్లి మహేశ్వరి,సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,నక్క దాసరి రవీందర్,మెన్గని శ్రీనివాస్,ఉప సర్పంచ్ కోల కృష్ణ,నక్కల రాజు,దగ్గు నవీన్,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై తహసిల్దార్ కు వినతి

గంభీరావుపేట,ప్రభాతవార్త:



విజయ రంగ సమస్యలపై పాధ్యాయ సంఘాల పోరాట ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గంభీరావుపేట మండల తహసిల్దార్ మారుతి రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు.ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలు అపరిస్కృతంగా ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వపాఠశాలల బలోపేతాన్ని చేస్తూ, అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పిఆర్సి నివేదికను వెంటనే అమలు చేసి పెండింగ్లో ఉన్న ఆరు డీఏలు వెంటనే అమలు చేసి2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేస్తూ సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి కోరారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు దొంతుల శ్రీహరి, ఎర్ర సత్యనారాయణ, దోసల మధు, మిట్టపల్లి దేవేంద్రం, బద్రుద్దీన్ ఖాన్, సంపత్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, కె శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరవేణి శ్రీనివాస్, రాజు, పాశం తిరుపతి రెడ్డి, ప్రసాద్, శనిగరపు రాజు, శివకుమార్, బాలకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమంపై కేంద్ర మంత్రితో ఎంపీ అర్వింద్ భేటీ

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్‌ను న్యూఢిల్లీ లో కలిశారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమం, సాధికార తపై చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. దివ్యాంగుల సమస్యలు, సంక్షేమ పథకాలు, సహాయక పరికరాల పంపిణీ, ప్రభుత్వ సేవల సులభతపై ఎంపీ వివరించారు. వీల్‌చైర్లు, వినికిడి పరికరాలు, కృత్రిమ అవయవాల కోసం అంచనా శిబిరాలు విస్తరించాలని కోరారు.విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో అందుబాటు సౌకర్యాలు మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కేంద్ర పథకాలు అర్హులందరికీ చేరేలా పనిచేస్తున్నామని ఎంపీ తెలిపారు. సహకారానికి కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ దివ్యాంగుల సంక్షేమానికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఎరువుల పంపిణీకి ఎఫ్ఎఫ్ఎస్ విధానం రైతులు యాప్‌లో నమోదు చేసుకోవాలి

మేడిపల్లి, ప్రభాతవార్త:



రైతులకు ఎరువులు పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా, సులభతరంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని వ్యవసాయాధికారి షాహిద్ అలీ తెలిపారు.ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ అనే మొబైల్ విధానాన్ని అమలు చేయనున్నామన్నారు. ఈ నెల 13 నుంచి చిన్న, సన్నకారు రైతులతో పాటు అన్ని వర్గాల రైతులకు ఎరువుల పంపిణీ పూర్తిగా యాప్ ద్వారానే నిర్వహించనున్నారు.ఇప్పటి వరకు అమలులో ఉన్న విధానానికి భిన్నంగా ఇకపై రైతులు తమ సాగు అవసరాలకు అనుగుణంగా ముందుగానే యాప్‌లో నమోదు చేసుకుని ఎరువులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. రైతు వివరాలు, సాగు భూమి, పంట వివరాల ఆధారంగా ఎరువుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

అల్లె సంగయ్య విద్యార్థులకు మార్గదర్శకుడు

కోరుట్ల, ప్రభాతవార్త:



విద్యావేత్త, తెలుగు పండితుడు, కవి, అయ్యప్ప ఆలయ మాజీ అధ్యక్షుడు, ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ స్వర్గీయ అల్లెసంగయ్య కేవలం ఉపాధ్యాయుడిగానే కాకుండా, తన అద్భుతమైన వ్యక్తిత్వంతో ఎంతోమంది విద్యార్థులను చైతన్య పరిచి విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచారని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ అన్నారు. సంగయ్య 6వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు యాచకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగయ్య విద్యా, పత్రికారంగాల్లో ఆయన చెరగని ముద్ర వేశారని, ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అల్లె సత్యనారాయణ, అల్లె సతీష్ రుద్ర వినోద్, ఆనంద్, నారాయణ, ముల్క ప్రసాద్, గజం శంకర్, సామల్ల శ్రీనివాస్, వేముల పరందాం, నామాల రాకేష్, దగ్గుల నర్సయ్య, తాటికొండ జ్ఞానేశ్వర్, ముదుల్కర్ శ్రీనివాస్, చెన్న నరహరి, అంజయ్య, శ్యామ్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.